**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Telangana |సంపుటి:1, సంచిక:200| volume: 1, Issue:200| మంగళవారం 17 ఫిబ్రవరి 2026 పేజీలు : 8 వెల : 3.00


## భారత్ కృత్రిమ మేధ ప్రభావ ప్రదర్శన 2026కు ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ శ్రీకారం




**- భారత్ మండపంలో ఘన ప్రారంభం...**

**- ప్రపంచానికి భారత పరిష్కారాల దిశగా పిలుపు...**

**న్యూఢిల్లీ:** దేశ రాజధానిలోని భారత్ మండపంలో నిర్వహిస్తున్న భారత్ కృత్రిమ మేధ ప్రభావ ప్రదర్శన 2026ను ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా నుంచి వచ్చిన ఆవిష్కర్తలు, పరిశోధకులు, సాంకేతిక నిపుణులతో ఆయన సంభాషించారు. కృత్రిమ మేధ రంగంలో భారత యువత చూపుతున్న ప్రతిభ విశేషమని ప్రధాని పేర్కొన్నారు. దేశంలో అభివృద్ధి చెందుతున్న సాంకేతిక వాతావరణం ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోందని అన్నారు. ఆవిష్కరణలు, పరిశోధనలు, ప్రారంభ సంస్థల కృషి భారత భవిష్యత్తును మరింత శక్తివంతంగా తీర్చిదిద్దుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. భారత్‌కు మాత్రమే కాకుండా ప్రపంచానికి ఉపయోగపడే పరిష్కారాలను రూపకల్పన చేయడంలో భారత ప్రతిభ కీలక పాత్ర పోషిస్తుందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. కృత్రిమ మేధ ఆధారంగా విద్య, వైద్యం, వ్యవసాయం, పాలన రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకురావడమే లక్ష్యమని ఆయన తెలిపారు.

## రాష్ట్రపతిని కలిసిన అధికార శిక్షణార్థులు



**-రాష్ట్రపతి భవన్‌లో భేటీ...**

**-దేశాభివృద్ధికి నిబద్ధతతో పనిచేయాలని సూచన...**

**న్యూఢిల్లీ:** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మును భారత లెక్కల మరియు ఖాతాల సేవ, రక్షణ వైమానిక నాణ్యత భరోసా సేవ, భారత వాణిజ్య సేవలకు చెందిన అధికార శిక్షణార్థులు రాష్ట్రపతి భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ, దేశాభివృద్ధి మరియు ప్రతి పౌరుని సంక్షేమం కోసం నిబద్ధతతో పనిచేసే అధికారులే దేశాన్ని మరింత బలంగా, సామర్థ్యవంతంగా, ప్రపంచ వేదికపై గౌరవప్రదంగా నిలబెడతారని పేర్కొన్నారు. సేవాభావం, కర్తవ్యనిర్వహణలో అంకితభావం ఎంతో ముఖ్యమని తెలిపారు. భారత పరిపాలన వ్యవస్థలో యువ అధికారుల పాత్ర కీలకమని, వారు తీసుకువచ్చే ఉత్సాహం రేపటి భారతాన్ని రూపుదిద్దగల శక్తిగా నిలుస్తుందని రాష్ట్రపతి అన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. దేశ నిర్మాణంలో తమ వంతు పాత్ర పోషించాలని శిక్షణార్థులను ప్రోత్సహిస్తూ, సమర్థత, పారదర్శకత, ప్రజాసేవల పట్ల కట్టుబాటు కలిగి ఉండాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆహ్వానించారు.

## భువనేశ్వర్‌లో ఇంటి పైకప్పుపై పేలుడు



**భువనేశ్వర్:** ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లో ఇంటి పైకప్పుపై బాంబులు తయారు చేసే యత్నంలో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులు మరణించగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. మధ్యాహ్నం సుమారు 2 గంటల 45 నిమిషాల సమయంలో సుందర్‌పాడా ప్రాంతంలోని ఒక ఇంటిపై నలుగురు వ్యక్తులు అక్రమంగా బాంబులు తయారు చేస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. పేలుడు అనంతరం మంటలు చెలరేగడంతో అక్కడ ఉన్న మహిళలు, స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. తీవ్రంగా గాయపడిన నలుగురిని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఇద్దరు మరణించారు. మృతులను షానవాజ్ మాలిక్ మరియు అతని తల్లిగా పోలీసులు గుర్తించారు. పేలుడు జరిగిన ప్రదేశం నుంచి గన్‌పౌడర్ స్వాధీనం చేసుకున్నారు. షానవాజ్ మాలిక్, అతని సహచరుడు అమియా మాలిక్, అతని తల్లి మరియు మరో వ్యక్తి కలిసి ఇంట్లోనే అక్రమంగా బాంబులు తయారు చేస్తున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. పేలుడుకు సంబంధించిన దృశ్యాలు సీసీటీవీ కెమెరాల్లో రికార్డు కాగా, అవి సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారంలోకి వచ్చాయి.

## మున్సిపల్ ఎన్నికల్లో చారిత్రాత్మక విజయం భట్టి విక్రమార్క



**-90 95 మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ జెండా...**

**-పట్టణాల అభివృద్ధికి కట్టుబాటు....**

**హైదరాబాద్:** మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చారిత్రాత్మక విజయాన్ని అందించిన పట్టణ ఓటర్లందరికీ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. సుమారు 90 నుంచి 95 మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ప్రజల విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు.ప్రజల తీర్పు తమ ప్రభుత్వ పాలనపై ఉన్న నమ్మకాన్ని ప్రతిబింబిస్తోందని అన్నారు. బాధ్యతాయుతమైన, పారదర్శక పాలనతో పట్టణాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతుల బలోపేతం, ప్రజా సేవల మెరుగుదల, సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కార్యక్రమాలు అమలు చేస్తామని చెప్పారు.ఈ విజయం ప్రజల విజయం అని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ప్రజల మద్దతు తమకు మరింత బాధ్యతను తీసుకొచ్చిందని, ఆ విశ్వాసాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తామని తెలిపారు.

## హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్‌కు శుభాకాంక్షలు పొన్నం ప్రభాకర్



**-నూతన వైస్ చైర్మన్‌కు అభినందనలు...**

**-పట్టణాభివృద్ధికి కట్టుబాటు...**

**హుస్నాబాద్:** హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన దండి లక్ష్మి కొమురయ్యకు, వైస్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన చిత్తారి పద్మ రవీందర్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల విశ్వాసంతో బాధ్యతలు స్వీకరించిన నూతన నాయకులు పట్టణ అభివృద్ధి దిశగా సమర్థంగా పనిచేయాలని ఆకాంక్షించారు. పారదర్శకత, ప్రజాహిత భావనతో పాలన కొనసాగించాలని సూచించారు. హుస్నాబాద్ పట్టణాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. మౌలిక వసతుల బలోపేతం, ప్రజా సేవల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నూతన పాలకవర్గం ముందుకు సాగాలని పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు.

## రేషన్ పంపిణీలో డిజిటల్ సంస్కరణలు



**గాంధీనగర్:** రేషన్ పంపిణీలో పారదర్శకతను పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం కొత్త విధానాలను అమలు చేస్తోంది. అక్రమాలకు అడ్డుకట్ట వేసి లబ్ధిదారులకు నేరుగా ప్రయోజనం చేకూర్చే లక్ష్యంతో సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ ఆధారిత విధానాన్ని ప్రవేశపెట్టింది. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో పైలట్ ప్రాజెక్టుగా ఈ విధానాన్ని ప్రారంభించగా, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ-రూపీ వ్యవస్థ ద్వారా లబ్ధిదారులు రేషన్ దుకాణాల్లో డిజిటల్ వ్యాలెట్ ద్వారా చెల్లింపులు చేసి సరుకులు పొందగలరు. రిజర్వ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఈ డిజిటల్ కరెన్సీ జమ అవుతుంది. క్యూఆర్ కోడ్, ఆధార్ ఓటీపీ ఆధారంగా లావాదేవీలు నిర్వహించబడతాయి. చెల్లింపు చేసిన వెంటనే నగదు నేరుగా డీలర్ ఖాతాలో జమ అవుతుంది. దీంతో మధ్యవర్తుల జోక్యం తగ్గడంతో పాటు ఎవరికెంత రేషన్ అందిందన్న వివరాలు తక్షణమే ప్రభుత్వానికి అందుతాయి. తూకంలో మోసాలకు కూడా అడ్డుకట్ట పడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. మార్చి 2026 నుంచి గోధుమలు, కందిపప్పు, శనగలు, చక్కెర, ఉప్పు వంటి సరుకులను కూడా ఈ యంత్రాల ద్వారా పంపిణీ చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ప్రస్తుతం కొన్ని రాష్ట్రాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్న ఈ విధానాన్ని త్వరలో దేశవ్యాప్తంగా విస్తరించనున్నారు. రేషన్ సరఫరాలో వేగం, పారదర్శకత పెంపే ఈ సంస్కరణల ప్రధాన లక్ష్యం.

# వేములవాడ మున్సిపల్ పీఠం కాంగ్రెస్ కైవసం..



**వేములవాడ ఫిబ్రవరి 16 (మన వార్త)**రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం వేములవాడ మున్సిపల్ రాజకీయాల్లో అధికార కాంగ్రెస్ పార్టీ తన సత్తా చాటుకుంది. ఎంతో ఉత్కంఠగా సాగిన ఎన్నికల ప్రక్రియ ముగియడంతో వేములవాడ మున్సిపల్ చైర్మన్‌గా పుల్కం రాజు, వైస్ చైర్మన్‌గా నరాల శేఖర్ ఎన్నికైనట్లు అధికారులు అధికారికంగా ప్రకటించారు. ఎన్నికల మొదటి రోజు నుంచే స్పష్టమైన వ్యూహం, పక్కా సమన్వయం మరియు పార్టీ క్రమశిక్షణతో ముందుకెళ్లిన అధికార పార్టీ, చివరకు కీలక పదవులను తన ఖాతాలో వేసుకుంది. ఈ విజయం ద్వారా వేములవాడ మున్సిపాలిటీపై మొట్టమొదటిసారిగా కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరింది. పార్టీ అధిష్టానం నిర్ణయానికి తగ్గట్టుగానే స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో కౌన్సిలర్లు అందరూ ఐక్యతతో ముందుకు సాగడం వల్లే ఈ ఘన విజయం సాధ్యమైందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఎఈ ఎన్నికల్లో చైర్మన్ అభ్యర్థి పుల్కం రాజుకు ఎక్స్ అఫీషియో సభ్యుడైన ఎమ్మెల్యే ఓటుతో పాటు మొత్తం 17 మంది సభ్యుల మద్దతు లభించింది. ఇందులో 13 మంది కాంగ్రెస్ కౌన్సిలర్లు, ఇద్దరు స్వతంత్రులు మరియు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన నరాల శేఖర్ ఓటు ఉండటం గమనార్హం. ఎన్నిక అనంతరం నూతనంగా ఎన్నికైన చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్ మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం మరియు వేములవాడ పట్టణ అభివృద్ధే లక్ష్యంగా తమ పాలకవర్గం పనిచేస్తుందని స్పష్టం చేశారు. మున్సిపాలిటీలో అధికార పార్టీ ముద్రతో ఇకపై అభివృద్ధి పరుగులు మొదలవనున్నాయని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు బాణసంచా కాల్చి సంబరాలు చేసుకుంటూ, ఇది పార్టీపై ప్రజలకున్న నమ్మకానికి నిదర్శనమని ఆనందం వ్యక్తం చేశారు.

# మధిర మున్సిపల్ పీఠం హస్తం కైవసం

**-చైర్‌పర్సన్‌గా సామినేని సుజాత, వైస్ చైర్మన్‌గా కోన ధని కుమార్ ఎన్నిక...**
**-హాజరైన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఎక్స్ అఫీషియో ఓటు వినియోగం...**

**మధిర ఫిబ్రవరి16( మన వార్త ):**మధిర మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ తన ఆధిపత్యాన్ని చాటుకుంది. పట్టణ ప్రథమ పౌరురాలిగా సామినేని సుజాత, వైస్ చైర్మన్‌గా కోన ధని కుమార్ ఎన్నికయ్యారు. సోమవారం మధిర ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ఎన్నికల ప్రక్రియలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పాల్గొని తన ఎక్స్ అఫీషియో ఓటును వినియోగించుకున్నారు. ముందుగా అభినందనల వెల్లువ అంతకుముందు, మధిరలోని తన క్యాంపు కార్యాలయంలో నూతనంగా గెలిచిన కాంగ్రెస్ కౌన్సిలర్లను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సాదరంగా ఆహ్వానించారు. భారీ మెజారిటీతో విజయం సాధించినందుకు వారిని అభినందించిన ఆయన, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పట్టణ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు. అనంతరం క్యాంపు కార్యాలయం నుంచి కౌన్సిలర్లతో కలిసిహో ఎంపీడీవో కార్యాలయానికి చేరుకున్నారు. ప్రమాణ స్వీకారం.. ఎక్స్ అఫీషియో ఓటు ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో నూతన కౌన్సిలర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక కోసం జరిగిన ప్రక్రియలో భట్టి విక్రమార్క తన ఎక్స్ అఫీషియో ఓటును వేశారు. మెజారిటీ సభ్యుల మద్దతుతో చైర్‌పర్సన్ పదవికి సామినేని సుజాత, వైస్ చైర్మన్ పదవికి కోన ధని కుమార్ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి నవీన్ బాబు అధికారికంగా ప్రకటించారు. అభివృద్ధికి బాటలు వేస్తాం : భట్టి ఎన్నిక అనంతరం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మధిర మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరేలా చూస్తామని, ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండాహో పని చేయాలని కౌన్సిలర్లకు సూచించారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు.




# మాదిగల వాటా మేరకు సీట్లు కేటాయించాలి



**-మూడు సార్లు అవకాశం పొందిన వారికి మళ్లీ టికెట్లు వద్దు...**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఫిబ్రవరి 16 మన వార్త :** ఆల్వాల్ సర్కిల్ పరిధిలోని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసి) లో మచ్చబొల్లారం మరియు వెంకటాపురం డివిజన్లలో గత మూడు పర్యాయాలుగా అన్ని రాజకీయ పార్టీలు ఒకే వర్గానికి చెందిన అభ్యర్థులకు కార్పొరేటర్ సీట్లు కేటాయించడం తీవ్ర అన్యాయమని, మాదిగ సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. ఈ విధమైన పునరావృత కేటాయింపులు మాదిగ జాతి రాజకీయ ఎదుగుదలను అడ్డుకుంటున్నాయని, తరతరాలుగా మాదిగలను రాజకీయంగా అణగదొక్కే పరిస్థితి నెలకొన్నదని నాయకులు పేర్కొన్నారు. ఎస్సీ వర్గాల్లో ఆర్థికంగా బలమైనవారికే ప్రాధాన్యత ఇస్తూ, ఆర్థికంగా వెనుకబడిన మాదిగలకు అవకాశాలు నిరాకరించడం సమంజసం కాదని వారు ప్రశ్నించారు. ఆల్వాల్ సర్కిల్‌లోని పైన పేర్కొన్న రెండు డివిజన్లలో మాదిగలు అత్యధిక జనాభా కలిగి ఉన్నప్పటికీ, వారికి సరైన ప్రాతినిధ్యం దక్కకపోవడం బాధాకరమని తెలిపారు. అందువల్ల జనాభా నిష్పత్తి ప్రకారం మాదిగలకు కార్పొరేటర్ సీట్లు కేటాయించాలని అన్ని రాజకీయ పార్టీలను డిమాండ్ చేశారు. మూడు సార్లు వరుసగా సీట్లు పొందిన వారికి వారు ఏ వర్గానికి చెందిన వారైనా సరే ఈ సారి టికెట్లు ఇవ్వకూడదని స్పష్టం చేశారు. రాజకీయ పార్టీల ఇన్‌చార్జ్‌లు, ప్రలోభాలు, లాబీయింగ్ లకు లోనుకాకుండా మాదిగ బిడ్డలు ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. రాబోయే జీహెచ్ఎంసి ఎన్నికల్లో మాదిగలకు తగిన ప్రాతినిధ్యం కల్పించకపోతే, మూడు కార్పొరేషన్ల పరిధిలో మాదిగలు ఏకమై అన్ని రాజకీయ పార్టీలకు గట్టి సమాధానం ఇస్తామని హెచ్చరించారు. అవసరమైతే జనరల్ సీట్లలో కూడా పోటీకి దిగుతూ రాష్ట్ర వ్యాప్తంగా తమ శక్తిని చాటుకుంటామని తెలిపారు. ఈ మేరకు అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటీ, గద్దర్ అభిమానుల సంఘం, ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం ఫ్రంట్, జజ్జనక కళా మండలి సంఘాలు సంయుక్తంగా ప్రకటన విడుదల చేశాయి. సి. యల్. యాదగిరి అధ్యక్షులు, గద్దర్ అభిమానుల సంఘం.

# చౌదారం, గుండారం గ్రామాల గుట్టల ప్రాంతంలో పులి సంచారం






**-ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక...**

**బెజ్జంకి, ఫిబ్రవరి 16( మన వార్త ప్రతినిధి )**సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం చౌదారం, గుండారం గ్రామాల గుట్టల పరిసర ప్రాంతాల్లో పులి సంచరిస్తున్నట్లు సమాచారం అందడంతో, సిద్దిపేట రూరల్ సి.ఐ. శ్రీను, చిన్నకోడూరు ఎస్సై చంద్రమోహన్ తో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు అటవీ శాఖ అధికారులు మరియు పూణే నుండి వచ్చిన ప్రత్యేక రెస్క్యూ టీమ్ సభ్యులతో మాట్లాడి ప్రస్తుత పరిస్థితులను సమీక్షించారు. పులి కదలికల నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తగా చౌదారం మరియు గుండారం వైపు నుండి అటవీ ప్రాంతంలోకి వెళ్లే రెండు ప్రధాన మార్గాలను మూసివేయడమైనది. సామాన్య ప్రజలు, గొర్రెల కాపరులు అడవిలోకి వెళ్లకూడదని సి ఐ శ్రీను తెలియజేశారు. శుక్రవారం రోజున ఒక దూడను చెట్టుకు కట్టేసిన ప్రాంతంలో పులి సంచరించినట్లు అధికారులు నిర్ధారించారు. ప్రస్తుతం రెస్క్యూ టీమ్ పులిని పట్టుకునే ప్రయత్నాల్లో ఉందని , ప్రజలు ఒంటరిగా అటవీ ప్రాంతాలకు లేదా పొలాలకు వెళ్లవద్దని సూచించారు. చౌదారం, విఠలాపూర్, గంగాపూర్, మాచాపూర్, కిష్టాపూర్, మల్లారం, అనంతసాగర్, రంగాయపల్లి, ఎల్లాయిపల్లి, కమ్మర్లపల్లి, మైలారం, అల్లిపూర్ మరియు గుండారం గ్రామాల్లో నివసించే ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, వన్యప్రాణి సంరక్షణ మరియు ప్రజల భద్రత దృష్ట్యా ప్రతి ఒక్కరూ పోలీసు మరియు అటవీ శాఖ అధికారులకు సహకరించాలని సి.ఐ. శ్రీను విజ్ఞప్తి చేశారు.

# కొండయ్య సేవలు అభినందనీయం

**-ప్రతి ఒక్కరు ఎయిడ్స్ అవగాహన కల్గి ఉండాలి...**
**-ఎయిడ్స్ బులెటిన్ ఆవిష్కరించిన పద్మశ్రీ "చంద్ర మౌళి "...**




**మధిర, ఫిబ్రవరి16( మన వార్త):**ఆదివారం సాయంత్రం మధిర పట్టణం స్థానిక టీవీఎం హైస్కూల్ నందు నిర్వహించిన తేళ్ల వసంతయ్య స్మారక ప్రభుత్వ ఉన్నత పాఠశాల "పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమంలో ముఖ్యఅతిధి గా హాజరైన "పద్మ శ్రీ అవార్డు "గ్రహీత, ఆకాష్ క్షిపణి ప్రాజెక్టు డైరెక్టర్ DRDL సైంటిస్ట్ మన మధిర టీవీఎం పూర్వ విద్యర్థి జూనియర్ కళాశాల పూర్వ విద్యర్థి శ్రీ గడ్డమణుగు చంద్ర మౌళి చేతుల మీదుగా ప్రముఖ సంఘ సేవకులు (మధిర ఆశ మిత్ర )లంకా కొండయ్య ఏర్పాటు చేసిన ఎయిడ్స్ బులిటెన్ ప్రజా అవగాహన నిమిత్తం ప్రముఖుల సమక్షంలో ఆవిష్కరణ చేసినారు. ఈ సందర్బంగా పద్మశ్రీ డాక్టర్ గడ్డమణుగు చంద్రమౌళి మాట్లాడుతూ ప్రపంచాన్నీ పట్టీ పీడిస్తూన్నహెచ్ఐవి /ఎయిడ్స్ పై జానపద కళాకారుడు కొండయ్య విస్తృతంగా జన బహుళ్యము లో సంపూర్ణ అవగాహన పరిచటం అభినందనీయం అని, ఎయిడ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఇంటర్మిడియట్ బోర్డు మాజీ సెక్రటరీ విశ్రాంత ప్రిన్సిపాల్ కర్నాటి రామ్మోహన్ రావు, రాష్ట్ర పోలీస్ గృహ నిర్మాణశాఖ మాజీ డైరెక్టర్ మధిర ప్రాంత రంగస్థలకళాకారుల సమాఖ్య అధ్యక్షులు శ్రీ పుతుంభాక శ్రీ కృష్ణ ప్రసాదరావు, సురభి నాటక నిపుణులు, పౌరణిక జానపద నాటక కళాకారులు డాక్టర్ నిభానుపుడి సుబ్బరాజు, రామభక్త సీతయ్య కళా పరిషత్ సెక్రటరీ మన మధిర బాబ్లా, ప్రముఖ అవయవాలు,నేత్ర దాన విస్తృత ప్రచారీకులు వయో వృద్దులు సంక్షేమ సంఘశీ ముఖ్య బాధ్యులు విశ్రాంతి ఎంపీడీఓ మాధవరుపు నాగేశ్వరావు,ఎమ్ఇ ఒ వై ప్రభాకర్ రావు, ప్రముఖ కవి సంఘ సేవకులు పుల్లఖండం చంద్ర శేఖర్, ఆరోగ్యశాఖ లో వ్యక్తిత్వ వికాస నిపుణులు హెల్త్ ఎక్స్టెన్స్ ఆఫీసర్ ఊటుకూరి భాస్కర్ రావు ఇంకా అనేక మంది ప్రముఖులు పూర్వ విద్యార్థి సంఘ సభ్యులు పాల్గొన్నారు.


# అభివృద్ధి సంక్షేమం ప్రజల అచంచల విశ్వాసం



**-మున్సిపల్ పోరులో కాంగ్రెస్ 'క్లీన్ స్వీప్'..**
**-ఇది ప్రజా తీర్పునకు నిదర్శనం!**

**మధిర ఫిబ్రవరి16( మన వార్త ):**మధిర మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడిమధిర : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న పారదర్శక పాలన, చేపడుతున్న అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలు ఉంచిన నమ్మకమే ఈ మున్సిపల్ ఎన్నికల విజయం" అని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సోమవారం మధిరలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ కేవలం గ్రామీణ పార్టీయేనని బురద చల్లిన వారికి ఈ ఎన్నికల ఫలితాలు చెంపపెట్టు" అని భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 90 నుంచి 95 మున్సిపాలిటీలను కాంగ్రెస్ కైవసం చేసుకోవడం చారిత్రాత్మక విజయమని కొనియాడారు. అసెంబ్లీ, పార్లమెంటు, పంచాయతీ ఎన్నికల తరహాలోనే మున్సిపల్ ఎన్నికల్లోనూ ఓటర్లు భారీ మెజారిటీని కట్టబెట్టారని, విజయం అందించిన ప్రతి ఓటరుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనంహో ప్రజలు ప్రభుత్వంపై ఉంచిన నమ్మకానికి నిదర్శనమన్నారు. ఎగడిచిన రెండు సంవత్సరాలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర మంత్రిమండలి సమిష్టిగా పనిచేస్తూ.. అటు అభివృద్ధిని, ఇటు సంక్షేమాన్ని సమతూకంతో ముందుకు తీసుకెళ్ళి, అర్బన్ సెంటర్లను అభివృద్ధి బాట పట్టించారని భట్టి పేర్కొన్నారు.ఎ2047 విజన్.. 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ ఎతెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదిగేలా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. మా పోటీ దేశంలోని ఇతర రాష్ట్రాలతో కాదు, ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలతోనే. 2047 విజన్ డాక్యుమెంట్ ద్వారా తెలంగాణను గ్లోబల్ హబ్‌గా మారుస్తాం"అని ధీమా వ్యక్తం చేశారు. ఉద్యోగాల కల్పనే లక్ష్యం ఎపట్టణీకరణకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనతో పాటు, పారిశ్రామికీకరణ ద్వారా భారీగా ఉద్యోగ అవకాశాలు సృష్టించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన వివరించారు. విస్తరిస్తున్న పట్టణాలను అభివృద్ధి చేయడానికిమున్సిపల్ శాఖ బాధ్యతలను స్వయంగా పర్యవేక్షిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పట్టణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కోసం "ప్యూర్ - క్యూర్ - రేర్" (ప్యూర్ - క్యూర్ - రేర్)హో విధానంతో ముందుకు సాగుతున్నారు. మున్సిపల్ పరిపాలనలో జవాబుదారీతనం పెంచడానికి మరియు పౌరులకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించడమే ప్యూర్ - క్యూర్ - రేర్" అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత వేగంగా ముందుకు తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ మీడియా సమావేశంలో గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, మాజీ ఎమ్మెల్యే కొండ బాల కోటేశ్వర్ రావు,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రామనాథం,మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత, వైస్ చైర్మన్ కోన దని కుమార్ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మిరియాల వెంకటరమణ, నూతన కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# చైర్మన్, వైస్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన గజవాడ లావణ్య, పోచమ్మల నవనీత




**రామాయంపేట ఫిబ్రవరి 16 ( మన వార్త (ప్రతినిధి)** ఇటీవల జరిగిన రామాయంపేట మున్సిపల్ ఎన్నికలలో ఎనిమిది మంది కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందగా, ముగ్గురు బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందారు, బిజెపి బలపరిచిన అభ్యర్థి ఒకరు గెలుపొందారు, మొత్తం 12 మంది కౌన్సిలర్లు నేడు ప్రమాణ స్వీకారం చేశారు, కౌన్సిలర్ గా గెలుపొందిన వారి చేత ఎన్నికల అధికారి తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు, అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహించడంతో చైర్మన్ గా గజవాడ లావణ్య, వైస్ చైర్మన్ గా పోచమ్మల నవనీత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, అనంతరం ఎన్నికల అధికారి వీరిచే ప్రమాణస్వీకారం చేయించారు వీరితోపాటు కౌన్సిలర్ లుగా గెలుపొందిన ప్రవీణ్, బైరం స్వప్న, చౌదరిచరిత, పుట్టి సందీప్, గజవాడ నాగరాజు, శంకర్ గౌడ్, దేవుని రంజిత్, మద్దెల మాధవి, డాకి శ్యామల, ఎన్నికల అధికారి ప్రమాణ స్వీకారం చేయించారు, అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. నూతనంగా ఏర్పడిన పాలకవర్గాన్ని మున్సిపల్ అధికారులు శాలువా పూల బొకేలతో ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారి తూప్రాన్ ఆర్డిఓ జయచంద్రారెడ్డి, డి ఎల్ పి ఓ సాయిబాబా, ఇన్చార్జి మున్సిపల్ కమిషనర్ రఘువరన్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# గుగ్గిళ్ల గ్రామ శివాలయానికి ఎలక్ట్రానిక్ డ్రమ్,మైక్ సెట్ అందజేసిన



**-చీటి రాఘవేంద్రరావు...**

**బెజ్జంకి, ఫిబ్రవరి 16( మన వార్త ప్రతినిధి )**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలో గుగ్గిళ్ళ గ్రామ చివారులో గల రైస్ మిల్లు యాజమానీ చీటి రాఘవేంద్ర రావు శివాలయానికి ఎలక్ట్రానిక్ డ్రమ్, హౌసా మైక్ సెట్, శివలింగానికి నాగ పడుగనీ గుగ్గిళ్ల గ్రామంలోని శివాలయానికి సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయితీ పాలక వర్గం, గ్రామ ప్రజలు మాట్లాడుతూ శివాలాయ దేవస్థానీకి తమ వంతు ఎలక్ట్రానిక్ డ్రం,మైక్ సెట్ నీ అందజేసిన చీటి రఘు వేంద్ర రావు కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా మున్సిపల్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం...



**రామాయంపేట ఫిబ్రవరి 16( మన వార్త ప్రతినిధి )** ఈనెల 11వ తేదీన రామాయంపేట మున్సిపల్ ఎన్నికలు నిర్వహించారు, 13వ తేదీన హోటల్ లెక్కింపు నిర్వహించారు 8 మంది కాంగ్రెస్ అభ్యర్థులు గెల పొందగా ముగ్గురు టీఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందారు బిజెపి నుండి ఒకరు గెలుపొందడం జరిగింది, రామయంపేట పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నేడు గెలుపొందిన కౌన్సిలర్ల చేత ఎన్నికల అధికారి తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు, ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక సీఐ వెంకటరాజా గౌడ్ ఎస్ ఐ బాలరాజులు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు,చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహించడంతో చైర్మన్ అభ్యర్థిగా గజవాడ లావణ్యను బైరం స్వప్న ప్రతిపాదించగా దేవుని రంజిత్ బలపరిచారు, చైర్మన్ పదవికి ఎవరు పోటీ లేకపోవడంతో గజవాడ లావణ్య నాగరాజును ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన ప్రకటించారు, అదేవిధంగా వైస్ చైర్మన్ గా పోచమ్మల నవనీతను డాకి శ్యామల ప్రతిపాదించగా, గజవాడ నాగరాజు బలపరిచారు, వైస్ చైర్మన్ కు ఎవరు పోటీ లేకపోవడంతో పోచమ్మల నవనీత ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు, అనంతరం చైర్మన్ వైస్ చైర్మన్ ల చేత ఎన్నికల అధికారి జయ చంద్రారెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు, ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పాలకవర్గాన్ని మున్సిపల్ అధికారులు శాలువా బొకేలతో ఘనంగా సన్మానించారు, నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులు చైర్మన్ వైస్ చైర్మన్ తో పాటు కౌన్సిలర్లు మహంకాళి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, దేవాలయ కమిటీ వారిని శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు, అనంతరం గెలుపొందిన కౌన్సిలర్లు పట్టణ పురవీధుల గుండా భారీ విజయోత్సర్యాలీ నిర్వహించారు, టపాకాయలు కాలుస్తూ ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు, ఈ సందర్భంగా ఎన్నికల అధికారి జయచంద్రారెడ్డి మాట్లాడుతూ రామాయంపేటలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా ముగియడం జరిగిందని అదేవిధంగా చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికలు సైతం ఎలాంటి అలజడలు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో జరగడం సంతోషంగా ఉందని ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు సహకరించిన పోలీస్ సిబ్బందికి ప్రజలకు పాలకవర్గ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు, చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు వైస్ చైర్మన్ నవనీత గణేష్లు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేరుస్తామని మాపై నమ్మకం ఉంచి మాకు ఓటేసి గెలిపించిన వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు మున్సిపల్ అభివృద్ధికి పాటుపడతామని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారి జయచంద్రారెడ్డి, తో పాటు డిఎల్పిఓ సాయిబాబా, ఇన్చార్జి మున్సిపల్ కమిషనర్ రఘువరన్, మున్సిపల్ సిబ్బంది పాలకవర్గ సభ్యుల తోపాటు సరాఫ్ యాదగిరి, రమేష్ రెడ్డి, దేమే యాదగిరి, ఇమ్మడి శ్రీనివాస్, అమర సేనా రెడ్డి, రాజు రెడ్డి, ఎనిశెట్టి అశోక్, సిద్ధిరాములు, అల్లాడి వెంకటేష్, ఎన్ని శెట్టి సంతోష్, మద్దెల రమేష్, వివిధ పార్టీల నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బిడ్డలను వరించిన చైర్మన్ వైస్ చైర్మన్ పదవులు...



**-మున్సిపల్ చైర్మన్ గా తంగేళ్లపల్లి శ్రీవాణి రవి...**
**-వైస్ చైర్మన్ గా పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16** భువనగిరి మున్సిపాలిటీ చైర్మన్ గా జనరల్ మహిళకు కేటాయించగా , ఇద్దరు బీసీ చైర్మన్ , వైస్ చైర్మన్ లుగా ప్రమాణ స్వీకారం చేయించిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి. భువనగిరి మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లతో అదనపు కలెక్టర్ భాస్కరరావు ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం భువనగిరి మున్సిపల్ చైర్మన్ గా 35 వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ తంగాళ్లపల్లి శ్రీవాణి రవి కుమార్ , వైస్ చైర్మన్ గా 29 వార్డు కాన్సిలర్ పోతంశేటి మంజుల వెంకటేష్ ఎన్నికై నట్లు ప్రకటించిన అధికారులు వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు. కౌన్సిలర్ సభ్యుల ప్రమాణ స్వీకారంతో మున్సిపాలిటీ కార్యాలయం వద్ద సందడి వాతావరణం నెలకొంది. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ భువనగిరి పట్టణ ప్రజల అభిప్రాయం మేరకే చైర్మన్ నియమించడం జరిగిందని , కావున ఎన్నికైన చైర్మెన్ పదవి కాలాన్ని రెండున్నర ఏళ్లకు పరిమితం చేస్తున్నామని వెల్లడించారు. ప్రజాభీష్టం మేరకే ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన వార్డు సభ్యులు కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట ఆలేరు మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కాంగ్రెస్ కైవసం...



**-2 మున్సిపాలిటీలలో జెండా ఎగురవేసిన ప్రభుత్వ విప్...**
**-శుభాకాంక్షలు తెలిపిన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16** యాదగిరిగుట్ట మున్సిపాలిటీ లో చైర్ పర్సన్ గా గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ , వైస్ చైర్ పర్సన్ గా బరిగే రమ్య రామచందర్ ఎన్నికయ్యారు. ఆలేరు మున్సిపల్ చైర్ పర్సన్ గా బీజని బాలమణి భాస్కర్ వైస్ చైర్ పర్సన్ గా అంగిడి అంజనేయులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారి యొక్క ఎన్నిక తర్వాత ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం వారి పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ శుభ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం నుండి వైకుంఠ ద్వారం వరకు ర్యాలీ నిర్వహించారు. రంగులు పూసుకుని మిఠాయిలు పంచుకొని ఉత్సవాలలో మునిగిపోయారు.





## జిల్లాలో 6 మున్సిపాలిటీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి...

**-అధికారులకు సిబ్బందికి హృదయపూర్వక శుభాకాంక్షలు....**
**-ఎన్నికల నిర్వహించడంలో మీ సేవలు అమూల్యమైనవి....**
**-ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ హనుమంతరావు....**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16** రెండవ సాధారణ మున్సిపాలిటీ ఎన్నికలు విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా ఎన్నికల అధికారులకు , సిబ్బందికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన ఎన్నికల అధికారి , కలెక్టర్ హనుమంత రావు. ఎన్నికల నిర్వహణలో మీరు చూపిన క్రమశిక్షణ , నిబద్ధత , అంకిత భావం ప్రశంసనీయం. ప్రజా స్వామ్య విలువలను కాపాడుతూ , ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడంలో మీ సేవలు అమూల్యమైనవి. భవిష్యత్తులో కూడా ఇలాంటి బాధ్యతలను విజయ వంతంగా నిర్వర్తించాలని ఆకాంక్షిస్తున్నాం. మీ అందరికీ మరోసారి అభినందనలు మరియు శుభాకాంక్షలు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్...



**-ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసుకోవాలి...**
**-లబ్ధిదారులకు సూచించిన జిల్లా కలెక్టర్ హనుమంత రావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఇంకా మిగిలి ఉన్న పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం రోజు మోటకొండూర్ మండలం మాటూరు గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు పరిశీలించిన జిల్లా కలెక్టర్. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. గ్రామంలో మొత్తం ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని , వాటిలో ఎన్ని ఇండ్లు నిర్మాణాలు పూర్తి అయ్యి అవి ఏ ఏ దశలో ఉన్నాయని అడిగి తెలుసు కున్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో మాట్లాడుతూ ఇప్పటి వరకు నిర్మాణం అయినంత వరకు బిల్లులు వచ్చాయా..అని అడిగితే 3 బిల్లులు వచ్చాయా..అని లబ్ధిదారులు కలెక్టర్ కు తెలిపారు .మిగిలిన పనులు కూడా పూర్తి చేస్తే చివరి బిల్లు కూడా వస్తుందని త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అలాగే గ్రామంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు ఉపాధి హామీ జాబ్ కార్డు లేదని తెలుపడంతో వెంటనే పంచాయతీ కార్యదర్శి కి ఫోన్ చేసి జాబ్ కార్డ్ ఇప్పించాలని ఆదేశించారు. రెండో విడతలో కూడా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది కాబట్టి మీ గ్రామంలో ఇప్పటి వరకు మంజూరు అయినంత వరకు ఇండ్ల పనులు త్వరగా పూర్తి చేస్తే కొత్త ఇండ్లు మంజూరు అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రాథమిక వైద్యశాల పల్లె దవాఖనా ఆకస్మిక తనిఖీ...




**-పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి...**
**-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16** ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం రోజు మోటకొండూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యశాల , మాటూరు గ్రామంలోని పల్లె దవాఖనాని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రోజు ఓ.పి కి ఎంతమంది వస్తున్నారని ఆరా తీశారు. ఆసుపత్రిలో డాక్టర్ , మెడికల్ సిబ్బంది అందరూ వచ్చారా.. లేదా అని హాజరు రిజిస్టర్ పరిశీలించారు. హాజరు రిజిస్టర్ తనిఖీలో బాగంగా మాటూరు పల్లె దవాఖానలో అనధికారిక విధులకు గైర్హాజరు అయిన ఎం.పి.హెచ్. ఏ విజయరాణి కి షోకాజ్ నోటీసు జారీ చేశారు. ఆసుపత్రికి వచ్చిన సోమయ్య అనే వృద్ధుడిని కలెక్టర్ ప్రత్యక్షంగా మాట్లాడి ఎందుకు వచ్చారని , ఏమీ సమస్య ఉందని అడిగి తెలుసుకున్నారు. సోమయ్య తన భార్యకు జ్వరం వచ్చిందని చెప్పడంతో సిబ్బంది వారి ఇంటికి వెళ్లి మందులు ఇచ్చి రావాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రిలో సిబ్బంది అందిస్తున్న వైద్య సేవలపై అభిప్రాయాలు అడిగి తెలుసు కున్నారు. అవసరమైన మందులు అన్ని ఇస్తున్నారా.. లేదా అని అడిగి తెలుసు కున్నారు. డాక్టర్ , సిబ్బంది అందరూ సమయపాలన పాటించి ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. ఈ తనిఖీలో సంబంధిత వైద్యాధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

## భ్రమరాంభ మల్లికార్జున దేవాలయంను దర్శించుకున్న

### భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు



**-యువత కృషితో మల్లేశంపల్లి దేవాలయం వెలుగులోకి...**
**-దేవాలయ అభివృద్ధే లక్ష్యంగా కదిలిన గ్రామం...**
**-రామకోటి రామరాజుకు దేవాలయ కమిటీ సన్మానం...**

**రాయపోల్ ఫిబ్రవరి 16 (మనవార్త);**సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం మల్లేశంపల్లి గ్రామంలో వెలిసిన 500 సంవత్సరాల చరిత్ర కలిగి ప్రసిద్ధి చెందిన భ్రమరాంభ మల్లికార్జున స్వామి దేవాలయం ఎవరు పట్టించుకోవడం లేదని కొందరు యువకులు, గ్రామ ప్రజలు కలిసి అద్భుతంగా దేవాలయాన్ని సుందరంగా తీర్చిదిద్ది వెలుగులోకి తీసుకొచ్చారు. యువత తలుచుకుంటే ఏదైనా సాదించవచ్చని మల్లేశంపల్లి గ్రామం నిరూపించారని భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత, శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు అన్నారు. దేవాలయాన్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయం అభివృద్ధి కమిటీ వారిని ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శివుని అజ్ఞాతో నేడు మల్లేశంపల్లి గ్రామం ప్రజలతో భ్రమరాంభ మల్లికార్జున స్వామి దేవాలయం రూపుదిద్దుకోవడం హర్షనీయం అన్నారు. దేవాలయం చుట్టూ ప్రక్కల పచ్చని పంటపొలాలు పొలాల మధ్య ఆహ్లాదకరమైన వాతావరణంలో నెలకొన్న ఈ దేవాలయం రాబోయే రోజుల్లో భక్తులతో కలకలలాడునన్నారు. భక్తుల కోర్కెలు తీర్చే ఇలవేల్పుగా మల్లన్న దేవాలయం పూజలందుకుంటుందన్నారు. కమిటీ వారు రామకోటి రామరాజును ఘనంగా సన్మానించారు. కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ భక్త బృందం, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## జేబీ ట్రేడర్స్ హార్డ్వేర్ షాప్ లో భారీ అగ్నిప్రమాదం...



**చేగుంట ఫిబ్రవరి 16 ( మన వార్త ప్రతినిధి )** చేగుంట మండల కేంద్రంలోని జేబీ ట్రేడర్స్ హార్డ్వేర్ షాప్ లో వెల్డింగ్ పనులు చేస్తుండగా నిప్పు రవ్వలు చెలరేగి మంటలు రావడంతో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది, సుమారు 20 లక్షల వరకు సామాను ఉన్నదని దుకాణ యజమాని హిరిరామ్ చౌదరి తెలిపారు, దుకాణం అగ్ని ప్రమాదానికి గురై మంటలు చెలరేగడంతో అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించిన ఆలస్యంగా రావడంతో భారీ నష్టం జరిగినట్లు చేగుంట పట్టణ వాసులు తెలిపారు, ఒక్క సారిగా మంటలు ఎగిసిపడడంతో సిబ్బంది దుకాణం నుండి పరుగులు తీయడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు, భారీగా మంటలు రావడంతో చుట్టుపక్కల ప్రజలు భయాందోళనకు గురయ్యారు, ఈ సందర్భంగా దుకాణ యజమానితో పాటు వార్డు సభ్యులు సుఖేందర్, బీఆర్ఎస్ నాయకులు మహమ్మద్ అలీ లు మాట్లాడుతూ, హార్డ్వేర్ షాప్ లో మంటలు చెలరేగి ప్రమాదానికి గురవుతున్న సమాచారాన్ని అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో ఆలస్యంగా రావడంతో భారీగా ఆస్తి నష్టం జరిగిందని చేగుంట మండల కేంద్రంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చొరవ తీసుకొని అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని వారు కోరారు మండలంలో పరిశ్రమలు ఎక్కువగా ఉన్నాయని తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రమాదాల నివారణ కోసం అగ్నిమాపక కేంద్రం అత్యవసరమని వారం రోజులలో అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని వారు ఎమ్మెల్యేను కోరారు,

## శ్రవణా నక్షత్రం సందర్భంగా స్వర్ణగిరిలో గిరి ప్రదక్షిణ...



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్తా జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16** తెలంగాణ ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన యాదాద్రి తిరుమల స్వర్ణగిరి దేవస్థానంలో సోమవారం రోజు శ్రవణా నక్షత్రం వెంకటేశ్వర స్వామి వారి జన్మ నక్షత్రాన్ని పురస్కరించుకొని ఉదయం 6 గంటల 30 నిమిషాలకు స్వర్ణగిరి క్షేత్రంలోని స్వామివారి పాదాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గిరి ప్రదక్షణ యొక్క విశిష్టతను భక్తులకు వివరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి గోవింద నామాలను స్మరిస్తూ గిరి ప్రదక్షిణ చేశారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించు కుని దివ్యానుభూతిని పొందారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు గిరి ప్రదక్షణ చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా మంచి నీరు , మజ్జిగను పంపిణీ చేశారు. అలాగే వచ్చేది వేసవికాలం దృశ భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రాంగణంలో చలువ పందిర్లను ఏర్పాటు చేశారు.

# కరీంనగర్ నుండే బీజేపి విజయయాత్ర ప్రారంభం



**-కరీంనగర్ మేయర్ ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేసిన...**
**-గుగ్గిళ్ల గ్రామ సర్పంచ్ గుగ్గిళ్ల మల్లయ్య ...**

**బెజ్జంకి,ఫిబ్రవరి 16(మన వార్త ప్రతినిధి )**ఇటీవల జరిగిన కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల్లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి స్థానిక ఎంపీ శ్రీ బండి సంజయ్ కుమార్ సారథ్యంలో భారతీయ జనతా పార్టీ మెజార్టీ స్థానాల్లో విజయం సాధించి,నగర మేయర్ గా బీజేపి అభ్యర్థి కొలగాని శ్రీనివాస్ ఎన్నికవడం శుభసూచకమని గుగ్గిళ్ల గ్రామ సర్పంచ్ గుగ్గిళ్ల మల్లయ్య హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గుగ్గిళ్ల మల్లయ్యమాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రంలోని అతిపెద్ద నగర పాలక సంస్థలలో ఒకటైన, స్మార్ట్ సిటీగా పేరు గాంచిన కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పై కాషాయ జెండా ఎగురవేయడానికి కృషి చేసిన బీజేపి జాతీయ ప్రధాన కార్యదర్శి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ రికి,పార్టీ నాయకులకు,కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలుపుతూ బీజేపీ నాయకత్వంపై నమ్మకం ఉంచి గెలిపించిన కరీంనగర్ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రజలు దేశ ప్రధాని నరేంద్రమోడీ పాలన పట్ల విశ్వాసం కలిగిఉన్నారని, బీజేపి నాయకత్వాన్ని కోరుకుంటున్నారని,ఇదే స్పూర్తితో రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కూడా బీజేపి ఘన విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# శ్రీ లొంక రామలింగేశ్వర స్వామి ఘనంగా జాతర ఉత్సవాలు



**నిజామాబాద్ జిల్లా సిరికొండ( మన వార్త ) ఫిబ్రవరి 16** సిరికొండ మండలం నుండి ఏడు కిలోమీటర్ల దూరంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ లొంక రామలింగేశ్వర స్వామి జాతర మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తుల సమక్షంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అర్చనలు, హోమాలు నిర్వహించారు. ఆలయాన్ని విద్యుద్దీపాలతో అలంకరించి సందడి వాతావరణం నెలకొల్పారు. పూజాల కార్యక్రమం శ్రద్ధా యుతంగా నిర్వహించబడగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ వేడుకను పురస్కరించుకొని ప్రత్యేక అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు. ఇ సందర్భంగా ఉదయం నుండి రాత్రివేళ దాకా భక్తులు పెద్ద మొత్తంలో క్యూ పద్ధతిలో మొక్కులు తీర్చుకున్నారు. అంతేకాకుండా ప్రత్యేక పూజల్లో అల్లబంద, పవిత్ర కొవ్వొత్తులు, రామలింగేశ్వర పూజలు, తేనె, పాలు తదితర పదార్థాలతో అభిషేకాలు నిర్వహించారు. ఆలయంలో భక్తి శ్రద్ధలతో స్వామి వారి దర్శనానికి భారీగా తరలివచ్చారు. రాత్రి సమయాల్లో మహా శివరాత్రి నిమిత్తం పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కళ్యాణ మహోత్సవం సందర్భంగా గ్రామంలోని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి పూలమాలలు, కొబ్బరికాయలు, ప్రసాదాలు సమర్పించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. అంతేకాకుండా సిరికొండ మండలం పోలీస్ స్టేషన్ ఎస్సై జె. రామకృష్ణ మాట్లాడుతూ సిరికొండ మండలంలో పెద్ద మొత్తమున శ్రీ లొంక రామ స్వామి జాతర వేడుకలలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ఎలాంటి ఇబ్బందులు కాకుండా దొంగతనాలు జరగకుండా చూసుకుంటున్నామని తెలిపారు. దూర ప్రాంతాల నుండి వస్తున్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా మా సిబ్బంది ని అన్ని వైపులా భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు.

# 2 వ వార్డ్ కౌన్సిలర్ గోలి మమత-సంతోష్ దంపతులకు ఘన సన్మానం



**గజ్వేల్ ఫిబ్రవరి 16 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞపూర్ మున్సిపల్ 2 వ వార్డ్ కౌన్సిలర్ గోలి మమత సంతోష్ దంపతులకు వారి నివాసంలో సోమవారం ఘన సన్మానం చేసిన ఆర్యవైశ్య సీనియర్ నాయకులు రవి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్య నాయకులు గోలి మమత సంతోష్ కౌన్సిలర్ గా గెలుపొందడం సంతోషంగా ఉందని సామాజిక సేవలో వారు చేసిన కృషికి 2 వ వార్డ్ ప్రజలు ఓటు వేసి వారిని గెలిపించారని రాబోయే రోజుల్లో 2 వ వార్డ్ అభివృద్ధి కోసం అనునిత్యం పాటు పడాలని కోరుకుంటూ వారి గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు

# 5 వ వార్డ్ కౌన్సిలర్ మన్నే రూప- వెంకటేష్ కు ఘన సన్మానం



**గజ్వేల్ ఫిబ్రవరి 16 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 5వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా గెలుపొందిన మన్నే రూపా వెంకటేష్ సోమవారం ప్రమాణ స్వీకారం నిర్వహించారు ఈ సందర్భంగా వారిని వారి అభిమానులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా మన్నే రూపా వెంకటేష్ మాట్లాడుతూ 5 వ వార్డ్ ప్రజలకు రుణపడి ఉంటానని మమ్మల్ని నమ్మి మాకు ఓటు వేసిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలుపుతూ మా మీద నమ్మకంతో మా గెలుపుకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ వార్డు అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు

# గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కౌన్సిలర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన గోలి మమత సంతోష్



**గజ్వేల్ ఫిబ్రవరి 16 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ నూతన కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో 2వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్‌గా గోలి మమత సంతోష్ అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం అనంతరం గోలి మమత సంతోష్ మాట్లాడుతూ తన గెలుపుకు అహర్నిశలు కృషి చేసిన 2వ వార్డు ప్రజలకు, బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఆమె హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. వార్డులోని సమస్యల పరిష్కారమే తన మొదటి ప్రాధాన్యత అని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఆమె హామీ ఇచ్చారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూస్తానని, తనపై నమ్మకంతో గెలిపించిన ప్రతి ఒక్కరి నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# కొండగట్టు ఆంజనేయస్వామి ని దర్శించుకున్నహీరో నటుడు అర్జున్ సర్జ



**కొండగట్టు, ఫిబ్రవరి 16(మన వార్త ప్రతినిధి)**ప్రసిద్ధ నటుడు అర్జున్ సర్జాహీరోహీరోకుటుంబ సమేతంగా కొండగట్టు ఆంజనేయ స్వామి ని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు దేవస్థాన అధికారులు మరియు అర్చకులు సంప్రదాయ పూర్వక స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తులతో కలిసి కొంతసేపు గడిపిన అర్జున్ సర్జా గారు, కొండగట్టు ఆంజనేయ స్వామి క్షేత్రం ఎంతో పవిత్రమైనదని పేర్కొన్నారు. స్వామివారి దర్శనం తనకు ఆత్మీయ ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి నటుడితో ఫోటోలు దిగుతూ ఆనందం వ్యక్తం చేశారు. ఆలయ ప్రాంతంలో కొంతసేపు సందడి నెలకొంది.

# బడుగు బలహీన వర్గాలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ నిలబడుతుంది

**-రెండేళ్ల ప్రజా ప్రభుత్వ పాలనకు ప్రజల ఆమోద ముద్ర వేశారు...**
**-మున్సిపల్ చైర్మన్ గా సామినేని సుజాత ఎన్నిక అభినందనీయం...**
**-డిప్యూటీ సీఎం కి కృతజ్ఞతలు తెలిపిన- సూర్యదేవర కోటేశ్వరరావు...**

**మధిర, ఫిబ్రవరి 16 ( మన వార్త)**మధిర పట్టణ అభివృద్ధిలో కాంగ్రెస్ పార్టీ పాత్ర చిరస్మరణీయమని,బడుగు బలహీన వర్గాలకు



అండగా కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ నిలబడుతుందని ఆ పార్టీ మండల కార్యదర్శి సూర్యదేవర కోటేశ్వరరావు స్పష్టం చేశారు. సోమవారం మధిర మున్సిపాలిటీ నూతన పాలకవర్గం కొలువు తీరింది. మధిర మున్సిపాలిటీ చైర్ పర్సన్ గా 4వ వార్డు ఇల్లందులపాడు గ్రామానికి చెందిన సామినేని సుజాత రామనాథంని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,నూతన పాలకవర్గ సభ్యులు ఎన్నిక చేయటం పట్ల డిప్యూటీ సీఎం కి,సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,మున్సిపల్ ఎన్నికల ఫలితాలు రెండేళ్ల ప్రజా ప్రభుత్వ పాలనకు ఇది ప్రజల ఆమోద ముద్ర అని,ఇది రాజకీయ గెలుపు మాత్రమే కాదని,డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వంపై ఉన్న తిరుగులేని విశ్వాసానికి నిదర్శనమని అయన స్పష్టం చేశారు. గడిచిన రెండేళ్లలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషిచేశానని,ఆదర్శవంతమైన నియోజకవర్గంగా మధిర ను నిలబెట్టేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు.

# ఘనంగా సోమేశ్వర స్వామికి బండ్ల ఊరేగింపు...




**చిన్న శంకరంపేట ఫిబ్రవరి 16 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర స్వామి దేవాలయ 55వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు, వార్షికోత్సవ ఉత్సవాల్లో భాగంగా నేడు రెండవ రోజు స్వామివారికి బండ్ల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు, స్థానిక సర్పంచ్ కంజర్ల చంద్రశేఖర్ స్వామివారికి దండకం వేసి బండ్ల ఊరేగింపు ప్రారంభించారు, బండ్ల ఊరేగింపులో ట్రాక్టర్కు బండిని కట్టి ఊరేగింపులో పాల్గొన్న బండి ఎంతో ఆకర్షణగా నిలిచింది, సర్పంచ్ చంద్రశేఖర్ ఉత్సవాలలో బండ్ల ఊరేగింపులో చిందులు వేయడంతో యువకులలో మరింత ఉత్సాహం రెట్టింపు అయ్యింది, ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ కంజర్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ శ్రీ సోమేశ్వర స్వామి దేవాలయం 55వ వార్షికోత్సవ ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని నాలుగు రోజులపాటు ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని నేడు స్వామివారికి ఎడ్లబండ్ల ఊరేగింపు తో పాటు ట్రాక్టర్లను కూడా ఊరేగింపు నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు స్వామి వారి కృప కటాక్షాలు ఈ ప్రాంత ప్రజల తోపాటు పరిసర ప్రాంత ప్రజలపై ఉండాలని ప్రజలంతా కూడా సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కంజర్ల చంద్రశేఖర్ ఉపసర్పంచ్ ప్రసాద్, సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షులు గోపాల్ రెడ్డి, తో పాటు మాజీ సర్పంచ్ లు శ్రీమాన్ రెడ్డి రామకృష్ణయ్య, కుమార్ గౌడ్, రాజు రెడ్డి, లక్ష్మారెడ్డి, సత్యనారాయణ రెడ్డి తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు మాజీ ఎంపీటీసీలు తదితరు పాల్గొన్నారు

# ములుగు మున్సిపాలిటీ చైర్మన్ గా చింతనిప్పుల చంద్రకళ

## వైస్ చైర్మన్ గా ఆసియా షాహిన్ ఎన్నిక

**ములుగు పిబ్రవరి 16 మానవార్త** ములుగు మున్సిపాలిటీ మొదటి చైర్మన్ గా చింతనిప్పుల చంద్రకళ, వైస్ చైర్మన్ గా ఆసియా షాహిన్ ఎన్నికయ్యారు. సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు 20 మంది కౌన్సిలర్ లతో ఆర్డీవో వెంకటేష్ ప్రమాణ



స్వీకారం చేయించారు. 06 వ వార్డు కౌన్సిలర్ ములుగు మున్సిపాలిటీ చైర్మన్ గా చింతనిప్పుల చంద్ర కళ, 14 వ వార్డు కౌన్సిలర్ వైస్ చైర్మన్ గా ఆసియా షాహిన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎక్స్ అఫిషియో మెంబర్ మరియు పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క హాజరయ్యారు. మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు గంగాధర్ పర్యవేక్షించారు.

# కౌన్సిలర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన గుంటుకు లక్ష్మి -శ్రీనివాస్



**– గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు ...**

**గజ్వేల్, ఫిబ్రవరి 16 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ నూతన కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం నాడు అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో 14వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్‌గా గుంటుకు లక్ష్మి శ్రీనివాస్ పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. పదవీ ప్రమాణ స్వీకారం అనంతరం గుంటుకు లక్ష్మి శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో గెలిపించిన 14వ వార్డు ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. వార్డు సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని ఆమె హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తమపై నమ్మకంతో బి-ఫామ్ అందజేసిన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, సిద్దిపేట డిసిసి అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డికి, తన గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తానని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తానని ఆమె పేర్కొన్నారు.

# గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కౌన్సిలర్‌గా రొట్టెల శ్రీనివాస ప్రమాణ స్వీకారం



**గజ్వేల్, ఫిబ్రవరి 16 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ నూతన కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం నాడు మున్సిపల్ కార్యాలయంలో అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో 4వ వార్డు బిజెపి కౌన్సిలర్‌గా రొట్టెల శ్రీనివాస్ పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం అనంతరం రొట్టెల శ్రీనివాస్ మాట్లాడుతూ తనను నమ్మి, భారీ మెజారిటీతో గెలిపించిన 4వ వార్డు ప్రజలకు ఆయన పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. వార్డు ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, నిరంతరం అందుబాటులో ఉంటూ వార్డు అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మౌలిక సదుపాయాల కల్పనలో 4వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతానని, ప్రజా పక్షాన గళం వినిపిస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# ఇర్విన్ గ్రామంలో ఉర్సు అలీషా హాద్రి చిష్టి 14వగందోత్సవం



**-తేదీ 16&17సోమ&మంగళ వారాలలో గందోత్సవం...**

**కల్వకుర్తి ఫిబ్రవరి 16 మన వార్తా ప్రతినిధి**మాడుగుల మండలం ఇర్విన్ గ్రామంలో ఉర్సు ఈ అలీషా ఖాద్రీ చిష్టి 14వ గందోత్సవం ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. ఇట్టి గంధోత్సవం 16-02-2026 సోమవారం నుండి 17-02-2026 మంగళవారం వరకు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా గందోత్సవ సభ్యులు మాట్లాడుతూ 13 సంవత్సరాలుగా ఎంతో ఘనంగా ఇర్విన్ గ్రామంలో నెలకొన్న అలీషా ఖాద్రి చిష్టి గందోత్సవాన్నినిర్వహిస్తున్నామని ఇట్టి గందోత్సవం కీర్తిశేషులు మహమ్మద్ అబ్దుల్ రషీద్(మున్ని) ఇంటి నుండి సాయంత్రం నాలుగున్నర గంటలకు గందోత్సవంబయలుదేరుతుంది. ఈ గందోత్సవానికి పట్టణాల నుండి మాడుగుల మండల చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రజలు ఎక్కువ మొత్తంలో పాల్గొని తన మొక్కులను తీర్చుకుంటారని భక్తులు కోరుకున్న కోరికలను వెంటనే నెరవేర్చే అలీషా ఖాద్రీ చిష్టి దర్గా ఎంతో మహిమగల దేవుడని భక్తుల ప్రగాఢ నమ్మకం భక్తులు వందలాదిమంది ఈ ఉర్సు గందోత్సవంలో పాల్గొంటారని వారు అన్నారు. ఇట్టి గంగోసాన్ని విజయవంతం చేయవలసిందిగా మాడుగుల చుట్టుపక్కల గ్రామాల ప్రజలను వారు కోరారు

## వెబ్ కాస్టింగ్ సెంటర్ ను పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్...



**రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి - 16 ( మన వార్త ప్రతినిధి )**మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ సెంటర్ ను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ సోమవారం పరిశీలించారు. సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కార్యాలయాల్లో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ప్రక్రియ కొనసాగుతుండగా, వెబ్ కాస్టింగ్ సెంటర్ ద్వారా పరిశీలించారు. వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో పరిశీలన అంతకుముందు వేములవాడ మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ నిర్వహించే క్రమంలో కౌన్సిల్ సభ్యులు ప్రమాణ స్వీకార కార్యక్రమం చేపట్టారు. ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ హాజరై సభ్యుల ప్రమాణ స్వీకారాన్ని పరిశీలించారు.

## శ్రీ సాయిబాబా గుడికి కొత్త కిషోర్ గౌడ్ 20 వేల రూపాయలు విరాళం



**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, ఫిబ్రవరి 16, మనవార్త.** జీహెచ్ఎంసి బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని బాలాజీ నగర్ హీల్స్ లోని సాయిబాబా గుడి కార్యక్రమాలకు మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రదాన కార్యదర్శి కొత్త ప్రవంతి కిషోర్ గౌడ్ 20000 /- రూపాయల విరాళాన్ని గుడి నిర్వహాకులకు అందజేశారు. ఈ సందర్భంగా కొత్త కిషోర్ గౌడ్ మాట్లాడుత సాయిబాబా గుడి నిర్వహాకుల ఆహ్వానం మేరకు గుడికి వెళ్లి దర్శించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొమ్మకు బాలయ్య,కృపా సాగర్,కొత్త చక్రపాణిలతో పాటు గుడి నిర్వహాకులు పాల్గొన్నారు.

## జమ్మికుంట మున్సిపల్ పీఠం బీ ఆర్ ఎస్ కైవసం..



**జమ్మికుంట, ఫిబ్రవరి 16( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట మున్సిపాలిటీ పీఠాన్ని బీ ఆర్ ఎస్ చేజిక్కించుకుంది.జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ గా 23 వ వార్డు కౌన్సిలర్ ములుగు ప్రశాంత్ కుమార్ ( దిలీప్),19 వార్డు కౌన్సిలర్ ముంతాజ్ అలీ ఏడి మహమ్మద్ (జావిద్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఎన్నికల ఫలితాలలో బీ ఆర్ ఎస్ 12,కాంగ్రెస్ 10, బీ జె పి 4,స్వతంత్రులు 3, ఐ ఎఫ్ బీ ఒక్కరు గెలుపొందగా ఫలితాల అనంతరం గెలచిన కౌన్సిలర్లు వేరువేరుగా క్యాంప్ కు వెళ్లారు.స్వంత్రులు ముగ్గురు, ఒక కాంగ్రెసు కౌన్సిలర్ బీ ఆర్ ఎస్ లో చేరారు.దీనితో బీ ఆర్ ఎస్ 16 కాగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఏక్స్ అఫిషియో ఓటుతో బలం చేరింది.16 మంది కౌన్సిలర్ల తో క్యాంప్ నుండి బస్సులో మున్సిపల్ కార్యాలయానికి చేసుకున్నారు.దీనితో చైర్మెన్ గా ములుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్),వైష్ చైర్మన్ గా ముంతాజ్ ఆలీ మహమ్మద్ (జావిద్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.కాంగ్రెస్ కౌన్సిలర్లు బలపరిచారు.అంతకముందు మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి అధ్వర్యంలో కౌన్సిలర్ల తో ప్రమాణ స్వీకారం చేయించారు.చైర్మన్, వైస్ చైర్మన్ ప్రమాణ స్వీకారం చేయడంతో మున్సిపల్ పీఠాన్ని బీ ఆర్ ఎస్ దక్కించుకుంది. బీ జె పి కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారానికి హాజలు కాలేదు, ఏ ఐ ఎఫ్ బీ కౌన్సిలర్ ఆలస్యంగా హాజరు కావడంతో అధికారులు అనుమతించక పోవడంతో వెనుతిరిగి వెళ్ళిపోయారు.మాజీ చైర్మెన్ తో పోటీ పడి గెలుపొందిన కౌన్సిలర్ చైర్మెన్ గా,మాజి వైస్ చైర్మన్ తో పోటీ పడి గెలుపొందిన కౌన్సిలర్ వైస్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేయడం విశేషం.ఎట్టకేలకు ఉత్కంఠగా కొనసాగిన చైర్మెన్, వైస్ చైర్మన్ ఎన్నికకు తెరపడింది.

## కాంగ్రెస్ , బి ఆర్ ఎస్ లకు వ్యతిరేకంగా పోరాడే ఏకైక పార్టీ బిజెపి..



**జమ్మికుంట, ఫిబ్రవరి 16( మన వార్త ప్రతినిధి):**అభివృద్ధి పట్ల, ప్రజల పట్ల ఆ రెండు పార్టీలు వ్యవహరించిన తీరు దారుణం.జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ఎన్నికకు బీజేపీ గైర్హాజరైన సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడారు.కాంగ్రెస్ , బి ఆర్ ఎస్ లకు వ్యతిరేకంగా పోరాడే ఏకైక పార్టీ బిజెపి అని, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబించే ఆ పార్టీలకు ఏ విషయంలోనూ మద్దతు ఇచ్చే ప్రసక్తి లేదని , అందుకే జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియకు దూరంగా ఉన్నామని జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం రోజున జమ్మికుంట పట్టణ మున్సిపాలిటీకి జరిగిన చైర్మన్ ఎన్నిక ప్రక్రియ ఉత్కంఠ భరితంగా సాగింది. బి ఆర్ ఎస్ 12, కాంగ్రెస్10 , బిజెపి4, స్వతంత్రులు 4 స్థానాలలో గెలుపొందారు. ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీకి రాకపోవడంతో ఇక్కడ బీజేపీ, స్వతంత్ర అభ్యర్థులు కీలకంగా మారారు. ఈ నేపథ్యంలో బిజెపి చైర్మన్ ఎన్నికల ప్రక్రియలో పాల్గొన కూడదనే నిర్ణయం తీసుకుంది. బిజెపి ఓటింగ్ కు దూరంగా ఉంది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పై వ్యాఖ్యలు చేసి మాట్లాడారు.బి ఆర్ ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలు అధికారం కోసం తప్ప ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం చేసిందేమీ లేదన్నారు.గత బిఆర్ఎస్ , నేటి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు పెద్ద తేడా ఏమీ లేదన్నారు. ఆ రెండు ప్రభుత్వాలు ప్రజల పట్ల వ్యవహరించిన తీరు దారుణం అన్నారు. ప్రజలను గోస పెట్టే ఆ పార్టీలకు మద్దతు ఇవ్వకుండా ఉ ండాలని పార్టీ నిర్ణయం తీసుకొని చైర్మన్ ఎన్నిక కు పోటీకి దూరంగా ఉండటం జరిగిందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పుప్పాల రఘు, బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు ,కనుమల గణపతి, ఆకుల రాజేందర్, మాడ వెంక రెడ్డి, బిజెపి కౌన్సిలర్లు శీలం శ్రీనివాస్ ,కొలకాని రాజకుమారి, గుర్రం కావ్య పరశురాములు, తూర్పాటి చందన శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## హుజూరాబాద్ మున్సిపల్ పీఠంపై ఎగిరిన కాంగ్రెస్ జెండా...



**జమ్మికుంట/ హుజూరాబాద్,ఫిబ్రవరి 16( మన వార్త ప్రతినిధి):**హుజురాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయఢంకా ఎగరవేసింది.కొన్ని దశాబ్దాల తర్వాత కాంగ్రెస్ పార్టీకి విజయ తిలకాన్నిదిద్దారు హుజరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.ఎన్నికలు ప్రారంభమైన నాటి నుంచి అభ్యర్థుల ఎంపికలో ఆచుతూచి వ్యవహరిస్తూ,ఈసారి ఎలాగైనా హుజురాబాద్ లో జెండా ఎగురవేయాలని పట్టుదలతో ఉండి విజయయాత్రను కొనసాగించారు.సోమవారం నాడు హుజూరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు ప్రమాణస్వీకారం చేసిన అనంతరం చైర్మెన్ గా రోంటాల సుహాసిని,వైస్ చైర్మన్ గా గూడూరి అంజలి ఎన్నికున్నారు.అనంతరం జూబ్లిహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్,ప్రణవ్ ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.గెలిచిన సభ్యులను ఘనంగా సన్మానించారు ఎమ్మెల్యే నవీన్ యాదవ్,ప్రణవ్.అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజలకు దగ్గరై ఇటీవల జరిగిన అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసిందని,ఇకపై హుజురాబాద్ లో ఏ ఎన్నిక జరిగినా ఎగిరేది కాంగ్రెస్ జెండానే అని వారు అన్నారు.గెలిచిన కౌన్సిలర్లు ప్రజల సేవలో ఉంటారని ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు మరింత చేరువ చేస్తామని,సంక్షేమం,అభివృద్ధి మా ప్రధాన ధ్యేయమని అప్పుడు ఎన్నికల్లో చెప్పినట్టు నిధులు తీసుకొచ్చి మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు.సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ,బీఆర్ఎస్ ఒక్కటైనా కాంగ్రెస్ పార్టీ విజయాన్ని ఆపలేకపోయారని,ఇప్పుడు జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో సొంతంగానే జెండా ఎగరవేసినట్టు,వచ్చే ఎంపిటిసి,జడ్పీటీసీ ఎన్నికల్లో ఇదే విజయం పునరావృతం అవుతుందని అన్నారు.ఈ సందర్భంగా ఇంతటి మెజారిటీ అందించిన హుజూరాబాద్ ప్రజలకు, అటు జమ్మికుంట ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. నవీన్ యాదవ్,ప్రణవ్.ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ కాంగ్రెస్ శ్రేణులు హాజరయ్యారు.

## గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కౌన్సిలర్‌గా కొలిచేలిమి భవాని-కర్ణాకర్ ప్రమాణ స్వీకారం




**- 11వ ప్రజలకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు...**
**- కౌన్సిలర్ కొలిచేలిమి భవాని కర్ణాకర్...**

**గజ్వేల్, ఫిబ్రవరి 16 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ నూతన కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో 11వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్‌గా కొలిచేలిమి భవాని కర్ణాకర్ అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం అనంతరం కొలిచేలిమి భవాని కర్ణాకర్ మాట్లాడుతూ తన గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన 11వ వార్డు ప్రజలకు, బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఆమె హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రతాపరెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. వార్డు ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, నియోజకవర్గ నాయకత్వ మార్గదర్శకత్వంలో 11వ వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె హామీ ఇచ్చారు.

## కౌన్సిలర్‌గా నక్క సంతోషి రాములు గౌడ్ ప్రమాణ స్వీకారం



**- వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా....**
**- 15వ వార్డు ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు...**
**- కౌన్సిలర్ నక్క సంతోషి రాములు గౌడ్...**

**గజ్వేల్, ఫిబ్రవరి 16 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ నూతన కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో 15వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్‌గా నక్క సంతోషి రాములు గౌడ్ అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం అనంతరం నక్క సంతోషి రాములు గౌడ్ మాట్లాడుతూ తన గెలుపుకు అహర్నిశలు కృషి చేసిన 15వ వార్డు ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు మరియు కార్యకర్తలకు ఆమె హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, సిద్దిపేట డిసిసి అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి, ఇతర పార్టీ ముఖ్య నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. వార్డు ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.

## నకిలీ చలానాలతో సైబర్ మోసాలు



**- ఆంధ్రప్రదేశ్‌లో పెరుగుతున్న ఘటనలు...**
**- ప్రజలకు పోలీసుల హెచ్చరికలు...**

**అమరావతి,** ఆంధ్రప్రదేశ్‌లో ట్రాఫిక్ చలానాల పేరుతో సైబర్ మోసాలు పెరుగుతున్నాయి. ట్రాఫిక్ ఉల్లంఘనలు చేశారంటూ నకిలీ సందేశాలు పంపించి ప్రజల బ్యాంకు ఖాతాల్లోని సొమ్మును దోచుకుంటున్నారు. అసలైన చలానాల్లాగే కనిపించే లింకులు పంపడంతో చాలామంది మోసపోతున్నారు. రవాణా శాఖ, ట్రాఫిక్ పోలీసుల పేరుతో పెండింగ్ చలానా ఉందంటూ సందేశాలు పంపిస్తున్నారు. జరిమానా చెల్లించేందుకు అందులో ఇచ్చిన లింకుపై నొక్కాలని సూచిస్తున్నారు. జరిమానా మొత్తాన్ని తక్కువగా చూపించి నమ్మకం కలిగిస్తారు. లింకుపై నొక్కగానే నకిలీ వెబ్‌సైటుకు దారి తీస్తుంది. అక్కడ ఓటీపీలు, కార్డు వివరాలు నమోదు చేయాలని కోరుతుంది. వివరాలు నమోదు చేసిన వెంటనే ఖాతాలోని సొమ్ము మాయం అవుతోంది. కొన్ని సందర్భాల్లో అనువర్తన ఫైళ్లు పంపించి వాటిని తెరిస్తే దుష్ట సాఫ్ట్‌వేర్ ఫోన్‌లో చేరి పూర్తి నియంత్రణను నేరగాళ్లకు ఇస్తోంది. విజయవాడలో ఒక వ్యక్తి నకిలీ చలానా లింకుపై నొక్కగా అతని కార్డుల నుంచి రూ.1.78 లక్షలు పోయాయి. మరో వ్యక్తి నకిలీ అనువర్తనం తెరిచిన కొద్దిసేపటికే రూ.2.10 లక్షలు కోల్పోయాడు. ఇటువంటి ఘటనలు రాష్ట్రంలో పలుచోట్ల నమోదవుతున్నాయి.ఇలాంటి సందేశాలకు స్పందించవద్దని పోలీసులు హెచ్చరిస్తున్నారు. అధికారిక వెబ్‌సైట్ల ద్వారా మాత్రమే చలానా వివరాలు పరిశీలించాలని సూచిస్తున్నారు. తెలియని లింకులను నొక్కకూడదని, వ్యక్తిగత మరియు బ్యాంకు వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకూడదని స్పష్టం చేస్తున్నారు. జాగ్రత్తగా ఉంటేనే సైబర్ మోసాల నుంచి రక్షణ పొందవచ్చని అధికారులు తెలిపారు.

## విటమిన్ బీ 12 లోపం ఉంటే అలసట- నిర్లక్ష్యం చేస్తే ప్రమాదం




**డెస్క్,** శరీరానికి కీలకమైన విటమిన్ విటమిన్ బీ 12 శరీరంలో రక్తకణాల తయారీ, నరాల పనితీరు, మెదడు ఆరోగ్యానికి అత్యంత అవసరమైన విటమిన్‌గా వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇది తక్కువ మోతాదులోనే అవసరమైనప్పటికీ, లోపం ఉంటే అనేక ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుందని పేర్కొంటున్నారు. ముఖ్యంగా శాకాహారులలో ఈ విటమిన్ లోపం ఎక్కువగా కనిపిస్తోందని చెబుతున్నారు.లోపం లక్షణాలు ఏమిటి?విటమిన్ బీ 12 లోపం ఉన్నప్పుడు అధిక అలసట, బలహీనత, తిమ్మిరి, చేతులు□కాళ్లలో నరాల సమస్యలు కనిపించవచ్చని వైద్యులు చెబుతున్నారు. రక్తహీనత, జ్ఞాపకశక్తి తగ్గడం, చిరాకు వంటి లక్షణాలు కూడా కనిపించే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. ఈ లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా రక్తపరీక్షలు చేయించుకోవాలని సూచిస్తున్నారు. ఏ ఆహారాల్లో లభిస్తుంది? విటమిన్ బీ 12 ప్రధానంగా పాలు, పెరుగు, గుడ్లు, మాంసాహార పదార్థాల్లో లభిస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పూర్తిగా శాకాహారం తీసుకునే వారు వైద్యుల సలహాతో సప్లిమెంట్లు తీసుకోవాల్సిన అవసరం ఉంటుందని పేర్కొంటున్నారు. సమతుల్య ఆహారం ద్వారా అవసరమైన మోతాదు అందించుకోవచ్చని సూచిస్తున్నారు. సకాలంలో పరీక్షలు, చికిత్స అవసరం బీ 12 లోపం ఉన్నట్లు అనుమానం ఉన్నవారు వైద్యులను సంప్రదించి రక్తపరీక్ష చేయించుకోవాలని నిపుణులు చెబుతున్నారు. అవసరమైతే ఇంజెక్షన్లు లేదా మాత్రల రూపంలో చికిత్స అందిస్తారని పేర్కొంటున్నారు. ప్రారంభ దశలోనే గుర్తిస్తే సులభంగా నియంత్రించవచ్చని వైద్యులు స్పష్టం చేస్తున్నారు. సరైన ఆహారం, నియమిత పరీక్షలతో విటమిన్ బీ 12 స్థాయిలను సమతుల్యంలో ఉంచుకోవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.


## నిద్ర సమస్య చిన్న విషయం కాదు- ఆరోగ్యానికి హెచ్చరిక



**డెస్క్,** నిద్రలేమి పెరుగుతున్న సమస్య నేటి వేగవంతమైన జీవనశైలిలో నిద్ర సమస్యలు వేగంగా పెరుగుతున్నాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఆలస్యంగా పడుకోవడం, మొబైల్ వినియోగం, పని ఒత్తిడి, ఆందోళన వంటి కారణాల వల్ల చాలామందికి సరైన నిద్ర లేకపోతుందని పేర్కొంటున్నారు. రోజుకు 7 నుంచి 8 గంటల నిద్ర అవసరమని చెప్పినా, చాలా మంది ఆ పరిమాణం పొందడం లేదని నిపుణులు అంటున్నారు. నిద్రలేమి లక్షణాలు ఏమిటి?పడుకున్న వెంటనే నిద్ర రాకపోవడం, మధ్యలో మేల్కొనడం, ఉదయం లేవగానే అలసటగా అనిపించడం నిద్రలేమి లక్షణాలుగా వైద్యులు చెబుతున్నారు. దీర్ఘకాలం ఇలా కొనసాగితే తలనొప్పి, చిరాకు, ఏకాగ్రత లోపం వంటి సమస్యలు పెరిగే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. దీర్ఘకాలిక నిద్రలేమి గుండె సంబంధిత సమస్యలకు కూడా దారి తీసే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. కారణాలు, ప్రభావాలు మానసిక ఒత్తిడి, ఆందోళన, అసమయ భోజనం, రాత్రివేళల స్క్రీన్ వినియోగం ప్రధాన కారణాలుగా నిపుణులు పేర్కొంటున్నారు. కాఫీ, టీ అధికంగా తాగడం కూడా నిద్రపై ప్రభావం చూపుతుందని చెబుతున్నారు. నిద్రలేమి వల్ల రోగనిరోధక శక్తి తగ్గడం, బరువు పెరగడం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని సూచిస్తున్నారు. నిద్ర మెరుగుపర్చేందుకు సూచనలు ప్రతిరోజూ ఒకే సమయానికి పడుకోవడం, లేవడం అలవాటు చేసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. పడుకునే ముందు మొబైల్, టీవీ వినియోగం తగ్గించడం, గది ప్రశాంతంగా ఉంచడం మేలు చేస్తుందని చెబుతున్నారు. సాయంత్రం తర్వాత కాఫీ తగ్గించడం, తేలికపాటి వ్యాయామం చేయడం సహాయపడుతుందని పేర్కొంటున్నారు. సమస్య ఎక్కువకాలం కొనసాగితే వైద్యులను సంప్రదించడం అవసరమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. సరైన నిద్ర అలవాట్లు పాటిస్తే శరీరం, మనసు రెండూ ఆరోగ్యంగా ఉండవచ్చని వైద్య నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## తాళిబొట్టు దాంపత్య బంధానికి

# పవిత్ర చిహ్నం



**హైదరాబాద్,** తెలుగు వివాహ సంప్రదాయంలో ప్రత్యేక స్థానం తాళిబొట్టు తెలుగు వివాహాల్లో అత్యంత ముఖ్యమైన పవిత్ర చిహ్నంగా భావించబడుతుంది. పెళ్లి వేడుకలో వరుడు వధువు మెడలో తాళిబొట్టు కట్టే క్షణం దాంపత్య జీవితం ప్రారంభానికి సంకేతంగా పరిగణిస్తారని పెద్దలు చెబుతున్నారు. ఈ ఆచారం కేవలం ఆభరణం కాదు; అది ఒక బంధానికి, బాధ్యతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొంటున్నారు. ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రాముఖ్యం తాళిబొట్టు ధారణ మహిళకు దాంపత్య స్థితిని తెలియజేసే గుర్తుగా భావించబడుతుంది. హిందూ సంప్రదాయంలో దీనికి ఆధ్యాత్మిక విలువ కూడా ఉందని పండితులు చెబుతున్నారు. వివాహ బంధం పవిత్రత, పరస్పర నమ్మకాన్ని గుర్తుచేసే చిహ్నంగా తాళిబొట్టు నిలుస్తుందని పేర్కొంటున్నారు. ప్రాంతానుసారం తాళిబొట్టు రూపం, డిజైన్‌లో తేడాలు ఉన్నప్పటికీ భావం మాత్రం ఒకటేనని అంటున్నారు. రూపకల్పనలో వైవిధ్యం తాళిబొట్టు సాధారణంగా బంగారంతో తయారు చేస్తారని, కొన్ని చోట్ల ప్రత్యేక ఆకారాల్లో రూపొందిస్తారని ఆభరణ నిపుణులు చెబుతున్నారు. కొన్ని కుటుంబాల్లో సంప్రదాయ రూపాన్ని తరతరాలుగా కొనసాగిస్తారని పేర్కొంటున్నారు. ఆధునిక కాలంలో కూడా సంప్రదాయ డిజైన్‌లతో పాటు కొత్త రూపకల్పనలు అందుబాటులో ఉన్నాయని చెబుతున్నారు. కాలంతో మారినా విలువ తగ్గదు నేటి కాలంలో ఫ్యాషన్, ఆచారాలలో మార్పులు వచ్చినా తాళిబొట్టు ప్రాధాన్యం మాత్రం తగ్గలేదని సామాజిక నిపుణులు చెబుతున్నారు. ఇది కేవలం ఆభరణం కాదు; కుటుంబ వ్యవస్థ, సంస్కృతి, పరస్పర గౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొంటున్నారు. తాళిబొట్టు దాంపత్య బంధాన్ని గుర్తుచేసే పవిత్ర చిహ్నంగా తెలుగు సమాజంలో ఎప్పటికీ నిలిచిపోతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## టెలిఫోన్ దూరాలను దగ్గర చేసిన సంభాషణ సాధనం



**డెస్క్,** సంభాషణలో విప్లవం తీసుకొచ్చిన ఆవిష్కరణ టెలిఫోన్ ఆవిష్కరణ ప్రపంచంలో సంభాషణ విధానాన్ని పూర్తిగా మార్చిందని సాంకేతిక నిపుణులు చెబుతున్నారు. ఒకప్పుడు లేఖల ద్వారా మాత్రమే సమాచార మార్పిడి జరిగే కాలంలో, టెలిఫోన్ వచ్చిన తర్వాత క్షణాల్లోనే మాటల ద్వారా సంబంధాలు కొనసాగించగలిగే పరిస్థితి ఏర్పడిందని పేర్కొంటున్నారు. దూర ప్రాంతాల్లో ఉన్నవారిని వెంటనే సంప్రదించే అవకాశం టెలిఫోన్ ద్వారా లభించిందని చెబుతున్నారు. ల్యాండ్‌లైన్ నుంచి మొబైల్ దశకు మొదట్లో ఇళ్లలో, కార్యాలయాల్లో ల్యాండ్‌లైన్ టెలిఫోన్‌లే ఉండేవని పెద్దలు గుర్తుచేస్తున్నారు. రోటరీ డయల్ ఫోన్ల నుంచి పుష్ బటన్ ఫోన్ల వరకు మార్పులు చోటుచేసుకున్నాయని పేర్కొంటున్నారు. తరువాత కాలంలో మొబైల్ ఫోన్ల ఆవిష్కరణతో టెలిఫోన్ సాంకేతికత మరింత విస్తరించి, ప్రపంచం చేతిలోకి వచ్చిందని నిపుణులు అంటున్నారు. సామాజిక, ఆర్థిక రంగాలపై ప్రభావం టెలిఫోన్ సేవలు వ్యాపారం, అత్యవసర సేవలు, విద్య, వైద్య రంగాల్లో కీలక పాత్ర పోషించాయని అధికారులు చెబుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే సమాచారాన్ని చేరవేయడంలో ఇది ప్రధాన సాధనంగా నిలిచిందని పేర్కొంటున్నారు. కుటుంబ సభ్యులు దూరంగా ఉన్నా, టెలిఫోన్ ద్వారా అనుబంధాన్ని కొనసాగించగలిగారని చెబుతున్నారు. సాంకేతిక మార్పులతో కొత్త దశ నేటి కాలంలో టెలిఫోన్ కేవలం మాట్లాడటానికి మాత్రమే కాకుండా వీడియో కాల్‌లు, ఇంటర్నెట్ సేవల రూపంలో విస్తరించిందని నిపుణులు చెబుతున్నారు. అయినప్పటికీ టెలిఫోన్ అసలు ఉద్దేశ్యం □ మనుషులను దగ్గర చేయడం □ ఇప్పటికీ మారలేదని పేర్కొంటున్నారు. కాలం మారినా, టెలిఫోన్ మన జీవితంలో కీలకమైన సంభాషణ సాధనంగా కొనసాగుతూనే ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## మరింత తగ్గిన బంగారం, వెండి ధరలు..



**హైదరాబాద్** అంతర్జాతీయ వాణిజ్య లావాదేవీలను డాలర్లలోనే నిర్వహించేందుకు రష్యా సిద్ధమవుతుండడం బంగారం, వెండి ధరలపై ప్రభావం చూపుతోందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. పది గ్రాముల బంగారం ధర మళ్లీ లక్ష రూపాయల దిగువకు చేరే అవకాశాలున్నాయని అంచనాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో సోమవారం బంగారం ధర గణనీయంగా పడిపోయింది. గ్రాముకు రూ. 1,300కు పైగా తగ్గుదల నమోదైంది. వెండి కిలోకు సుమారు రూ. 7,000 మేర తగ్గింది. ఫిబ్రవరి 16న మధ్యాహ్నం 12:30 గంటల సమయానికి హైదరాబాద్ బులియన్ మార్కెట్లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ. 1,56,440గా నమోదైంది. నిన్నటి ధరతో పోల్చితే రూ. 1,310 తగ్గింది. 22 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ. 1,43,400గా ఉండగా, అది కూడా రూ. 1,200 తగ్గింది. దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ. 1,56,590గా ఉంది. 22 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ. 1,43,550గా నమోదైంది. వెండి ధర కూడా గణనీయంగా తగ్గింది. కిలో వెండి ధర మళ్లీ రూ. 2.7 లక్షల దిగువకు చేరింది. నిన్నటి ధరతో పోల్చితే కిలోకు సుమారు రూ. 7,000 తగ్గింది. ప్రస్తుతం హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ. 2.68 లక్షలు కాగా, ఢిల్లీలో కూడా అదే స్థాయిలో ఉంది.

## ఉద్యోగులకు, సామాన్యులకు ఊరట!




**హైదరాబాద్** 2026 సంవత్సరానికి సంబంధించిన కొత్త ఆదాయపు పన్ను చట్టం ముసాయిదాను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఈ ప్రతిపాదనలపై ఫిబ్రవరి 22 వరకు ప్రజల నుంచి సూచనలు, అభిప్రాయాలు స్వీకరించనున్నట్లు అధికారులు తెలిపారు. కొత్త నిబంధనలు అమల్లోకి వస్తే ఉద్యోగులు, మధ్యతరగతి ప్రజలకు గణనీయమైన పన్ను ఉపశమనం లభించే అవకాశముందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ముసాయిదాలో ఉద్యోగులకు లభించే వేతనేతర ప్రయోజనాల పరిమితులను పెంచే ప్రతిపాదనలు ఉన్నాయి. వాహనాల సామర్థ్యాన్ని ఆధారంగా చేసుకుని మినహాయింపులు కల్పించడం, భోజన భత్యం, బహుమతి కూపన్లు, వడ్డీ లేని రుణాలు, విద్యా భత్యం, వసతి గృహ భత్యం వంటి అంశాల్లో సడలింపులు ఇవ్వాలని సూచించారు. ఇవి ఉద్యోగులపై పడే పన్ను భారాన్ని తగ్గించే అవకాశముంది. అదేవిధంగా బ్యాంకుల్లో నగదు ఉపసంహరణలు, నగదు జమలపై గుర్తింపు సంఖ్య అవసరమైన పరిమితులను పెంచే ప్రతిపాదనలు ఉన్నాయి. స్థిరాస్తి కొనుగోలు□అమ్మకాలు, ద్విచక్ర వాహనాల కొనుగోళ్లు, హోటల్ బిల్లుల విషయంలో కూడా కొన్ని సడలింపులు ఇవ్వాలని ప్రతిపాదించారు. ఇంటి అద్దె భత్యం విషయంలో కూడా కీలక మార్పులు సూచించారు. ముఖ్యంగా హైదరాబాద్ వంటి మహానగరాల్లో ఇంటి అద్దె భత్యం మినహాయింపును 40 శాతం నుంచి 50 శాతానికి పెంచే ఆలోచన ఉన్నట్లు సమాచారం. ఈ పన్ను చట్టం అమలులోకి వస్తే ఉద్యోగులు, సామాన్య ప్రజలకు పన్ను భారం తగ్గి ఆర్థికంగా ఊరట లభిస్తుందని నిపుణులు పేర్కొంటున్నారు.

## భారీ లాభాలతో ముగిసిన షేర్ మార్కెట్లు



**ముంబై** : స్వల్ప లాభాలతో ప్రారంభమైన దేశీయ షేర్ మార్కెట్లు రోజు మొత్తం కొనుగోళ్ల ఉత్సాహంతో ముందుకు సాగాయి. మధ్యాహ్నం తర్వాత పెట్టుబడిదారుల కొనుగోళ్లు మరింత పెరగడంతో సూచీలు వేగంగా పైకి ఎగిశాయి. సాయంత్రం వరకూ కొనసాగిన సానుకూల ధోరణితో మార్కెట్లు గట్టి లాభాలతో ముగిశాయి. పరిశ్రమలు, బ్యాంకింగ్, సమాచార సాంకేతిక రంగాల షేర్లలో కొనుగోళ్లు ఎక్కువగా నమోదయ్యాయి ప్రధాన సూచీల్లో బీఎస్ఈ సెన్సెక్స్ 650.39 పాయింట్లు పెరిగి 83,277.15 వద్ద ముగిసింది. అలాగే నిఫ్టీ 50 211.65 పాయింట్లు లాభపడి 25,682.75 వద్ద స్థిరపడింది. భారీ కంపెనీల షేర్లలో కొనుగోళ్లు పెరగడం సూచీల పెరుగుదలకు ప్రధాన కారణంగా నిలిచింది. అంతర్జాతీయ పరిస్థితులు అనుకూలంగా ఉండటం కూడా మార్కెట్‌కు మద్దతు ఇచ్చింది. లాభాలు నమోదు చేసిన షేర్లలో భారత్ సీట్స్ లిమిటెడ్, ఆర్.ఎ.సి.ఎల్ గేర్‌టెక్ లిమిటెడ్, ఈజీ ట్రిప్ ప్లానర్స్ లిమిటెడ్ ముందంజలో నిలిచాయి. మరోవైపు బీటా డ్రగ్స్ లిమిటెడ్, సార్థక్ మెటల్స్ లిమిటెడ్ షేర్లు నష్టాలను చవిచూశాయి. కొన్ని రంగాల్లో అమ్మకాల ఒత్తిడి కనిపించినప్పటికీ మొత్తం మార్కెట్ ధోరణి మాత్రం సానుకూలంగానే కొనసాగింది.

## జియోకు అంతర్జాతీయ గుర్తింపు ప్రపంచ టెక్ దిగ్గజాలతో కూటమి




**ముంబై** భారతదేశానికి చెందిన రిలయన్స్ జియో మరో కీలక అంతర్జాతీయ విజయాన్ని సాధించింది. ప్రపంచ స్థాయిలో డేటా భద్రత, ఆధునిక సాంకేతికత అభివృద్ధి లక్ష్యంగా ఏర్పాటైన 'ట్రస్టెడ్ టెక్ అలయన్స్' అనే కూటమిలో జియో సభ్యత్వం పొందింది. ప్రపంచంలోని ప్రముఖ సాంకేతిక సంస్థలతో కలిసి పనిచేసే ఈ కూటమిలో భారత్ తరపున జియో ఏకైక సంస్థగా నిలవడం విశేషంగా భావిస్తున్నారు. జర్మనీలో జరిగిన భద్రతా సమావేశం సందర్భంగా ఈ కూటమి ఏర్పాటును ప్రకటించారు. డేటా భద్రతను బలోపేతం చేయడం, ఆధునిక సమాచార సాంకేతికతను పారదర్శకంగా అభివృద్ధి చేయడం, భవిష్యత్తు డిజిటల్ వ్యవస్థలకు నమ్మకమైన నియమాలు రూపొందించడం ఈ కూటమి ప్రధాన లక్ష్యాలుగా పేర్కొన్నారు. ముఖ్యంగా కృత్రిమ మేధస్సు, ఐదవ తరం మొబైల్ సేవలు, మేఘ సాంకేతిక వ్యవస్థల అభివృద్ధికి సురక్షిత మార్గదర్శకాలను రూపొందించడంపై దృష్టి సారించనున్నారు. ఈ కూటమిలో ప్రపంచంలోని పలు ఖండాలకు చెందిన ప్రముఖ సంస్థలు భాగస్వాములయ్యాయి. వాటిలో గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్ తదితర సంస్థలు ఉన్నాయి. కనెక్టివిటీ, మేఘ వేదికలు, సాఫ్ట్‌వేర్, సాంకేతిక మౌలిక వసతుల అభివృద్ధిలో పరస్పర సహకారంతో ముందుకు సాగాలని ఈ సంస్థలు నిర్ణయించాయి. ప్రపంచవ్యాప్తంగా డేటా దొంగతనం, సైబర్ ముప్పులు పెరుగుతున్న నేపథ్యంలో సురక్షిత సాంకేతిక వ్యవస్థల అవసరం పెరిగిందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ కూటమి ద్వారా అంతర్జాతీయ స్థాయిలో విశ్వసనీయ సాంకేతిక ప్రమాణాలు ఏర్పడే అవకాశముందని భావిస్తున్నారు. జియో ఈ కూటమిలో చేరడం ద్వారా భారత డిజిటల్ రంగానికి మరింత గుర్తింపు లభించిందని విశ్లేషకులు చెబుతున్నారు. భవిష్యత్తులో కొత్త సాంకేతిక పరిజ్ఞానాల అభివృద్ధి, ప్రపంచ సంస్థలతో భాగస్వామ్యం, దేశీయ డిజిటల్ వ్యవస్థ బలోపేతానికి ఇది దోహదపడనుందని అంచనా వేస్తున్నారు.

## షూటింగ్‌లో స్వల్ప ప్రమాదం సురక్షితంగా బయటపడ్డ ప్రభాస్



**హైదరాబాద్** రెబల్ స్టార్‌గా గుర్తింపు పొందిన ప్రభాస్ తాజా చిత్ర చిత్రీకరణ సమయంలో స్వల్ప ప్రమాదం చోటుచేసుకుంది. గుర్రపు స్వారీ సన్నివేశం చిత్రీకరిస్తున్న సమయంలో కిందపడటంతో చేతులకు చిన్న గాయాలు అయినట్లు సినీ వర్గాలు తెలిపాయి. వెంటనే చిత్ర బృందం ప్రథమ చికిత్స అందించగా గాయాలు తీవ్రంగా లేవని వైద్యులు నిర్ధారించారు. ఒకటి రెండు రోజులు విశ్రాంతి తీసుకోవాలని సూచించినట్లు సమాచారం.నటుడు కృష్ణంరాజు వారసుడిగా సినీ రంగంలో అడుగుపెట్టిన ప్రభాస్, ప్రస్తుతం దేశవ్యాప్తంగా భారీ స్థాయి అభిమానాన్ని సంపాదించుకున్నారు. వరుస భారీ చిత్రాలతో ఆయన స్థాయి మరింత పెరుగుతోంది. తాజాగా నటిస్తున్న ఫౌజీ చిత్రంలో జరిగిన ఈ సంఘటనతో అభిమానులు ఆందోళన చెందగా, గాయాలు స్వల్పమని తెలిసి ఊపిరి పీల్చుకున్నారు.ఈ చిత్రానికి హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్నారు. గతంలో సీతారామం చిత్రంతో ప్రశంసలు అందుకున్న ఆయన, ఈసారి భావోద్వేగంతో కూడిన యాక్షన్ కథను తెరకెక్కిస్తున్నారని తెలుస్తోంది. ఈ సినిమాలో ప్రభాస్ బ్రిటిష్ సైనికుడి పాత్రలో కనిపించనున్నారని సమాచారం. కథ దేశభక్తి, ప్రేమ, త్యాగం వంటి అంశాలపై నడుస్తుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. హీరోయిన్‌గా ఇమాన్వీ ఇస్మాయిల్ నటిస్తోంది.ఇదిలా ఉండగా ప్రభాస్ తదుపరి చిత్రం స్పిరిట్ పై కూడా భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రానికి సందీప్ రెడ్డి వంగా దర్శకత్వం వహిస్తున్నారు. పోలీస్ నేపథ్యంలోని కథగా రూపొందుతున్న ఈ సినిమాలో హీరోయిన్‌గా త్రిప్తి దిమ్రీ నటిస్తోంది. నిర్మాణ బాధ్యతలను టి-సిరీస్ నిర్వహిస్తోంది.ఇటీవల ది రాజా సాబ్ ఆశించిన ఫలితం అందుకోకపోయినా, ప్రస్తుతం ప్రభాస్ చేతిలో సలార్ 2, కల్కి 2 వంటి భారీ చిత్రాలు ఉన్నాయి. ఈ వరుస చిత్రాలతో ఆయన స్థాయి మరింత పెరగడం ఖాయమనే అభిప్రాయం సినీ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

## థియేటర్లలో ఫట్ ఓటీటీలో హిట్..



**హైదరాబాద్** నందమూరి బాలకృష్ణ హీరోగా నటించిన అఖండ 2 థియేటర్లలో ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయినా, డిజిటల్ వేదికపై మాత్రం మంచి స్పందనను సొంతం చేసుకుంటోంది. మాస్ దర్శకుడు బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం భారీ అంచనాల మధ్య విడుదలై బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచింది. అయినప్పటికీ ఓటీటీ వేదికలో విడుదలైన తర్వాత ప్రేక్షకుల ఆదరణను పొందుతూ ట్రెండింగ్‌లో నిలుస్తోంది.ఆదిపినిశెట్టి, సంయుక్త, పూర్ణ కీలక పాత్రల్లో నటించిన ఈ చిత్రాన్ని 14 రీల్స్ ప్లస్ సంస్థ నిర్మించింది. శివతత్వం ప్రధానాంశంగా తెరకెక్కిన ఈ సినిమా గత ఏడాది డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. విడుదల ఆలస్యం, కథనంలో ఎక్కువగా ఆధ్యాత్మిక అంశాలు ఉండటం, మొదటి భాగం స్థాయి భావోద్వేగం కనిపించకపోవడం వంటి కారణాలతో థియేటర్లలో పెద్దగా ప్రభావం చూపలేకపోయింది. విమర్శకుల నుంచి మిశ్రమ స్పందన రావడంతో బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితం రాలేదు.అయితే డిజిటల్ వేదికలో విడుదలైన తర్వాత పరిస్థితి మారింది. ప్రముఖ ప్రసార వేదిక నెట్‌ఫ్లిక్స్ లో ప్రసారమవుతున్న ఈ చిత్రం కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకుంటూ క్రమంగా ఆదరణ పెంచుకుంది. ముఖ్యంగా మహాశివరాత్రి సందర్భం దగ్గరపడుతుండటంతో శివభక్తి నేపథ్యం ఉన్న ఈ సినిమాను ఎక్కువ మంది వీక్షిస్తున్నట్లు ట్రెండ్స్ సూచిస్తున్నాయి.దేశవ్యాప్తంగా టాప్ చిత్రాల జాబితాలో స్థానం సంపాదించడం విశేషంగా నిలిచింది. థియేటర్లలో నిరాశపరిచిన సినిమా ఓటీటీలో విజయాన్ని సాధించడం అరుదైన విషయమని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఆలస్యంగా అయినా ప్రేక్షకులతో అనుసంధానం సాధించిన 'అఖండ 2' డిజిటల్ వేదికపై మరోసారి బాలయ్య మాస్ ఇమేజ్‌ను గుర్తు చేస్తోందని సినీ వర్గాలు చెబుతున్నాయి.

## అభిషేక్ శర్మకు టీ20లో వరుస డకౌట్లు ఆందోళనలో అభిమానులు



**దుబాయ్** భారత జట్టులో ఓపెనర్‌గా భారీ ఆశలు పెట్టుకున్న యువ ఆటగాడు అభిషేక్ శర్మ ప్రస్తుతం టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో నిరాశపరిచే ప్రదర్శన కొనసాగిస్తున్నాడు. టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా అమెరికా, పాకిస్థాన్ జట్లపై ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ సున్నాకే వెనుదిరగడం అభిమానుల్లో ఆందోళన కలిగిస్తోంది. కీలక సమయంలో టాప్ ఆర్డర్‌లో నిలకడగా రాణించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ వరుస వైఫల్యాలు జట్టుపై ఒత్తిడిని పెంచుతున్నాయి.గత ఆరు టీ20 అంతర్జాతీయ ఇన్నింగ్స్‌లలో అభిషేక్ నాలుగు సార్లు డకౌట్ కావడం చర్చనీయాంశమైంది. అతని తాజా స్కోర్లు 0, 68 నాటౌట్, 0, 30, 0, 0గా ఉన్నాయి. ఈ విధమైన అస్థిర ప్రదర్శన పవర్‌ప్లేలో భారత బ్యాటింగ్‌పై ప్రభావం చూపుతున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రతిభ ఉన్నప్పటికీ పెద్ద వేదికలపై నిలకడ లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది.టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో భారత ఓపెనర్లలో అత్యధిక డకౌట్ల జాబితాలో రోహిత్ శర్మ పది సార్లతో మొదటి స్థానంలో ఉన్నాడు. అతని తర్వాత అభిషేక్ శర్మ, కేఎల్ రాహుల్ ఐదు సార్లతో రెండో స్థానంలో ఉన్నారు. ఈ గణాంకం అభిషేక్‌కు అవాంఛనీయ రికార్డుగా మారింది.అయితే అభిషేక్ శర్మలో దూకుడైన ఆటతీరు, వేగవంతమైన పరుగులు సాధించే సామర్థ్యం ఉందని క్రికెట్ నిపుణులు చెబుతున్నారు. గతంలో అతను ఆడిన విధ్వంసకర ఇన్నింగ్స్‌లను గుర్తుచేస్తూ, ప్రస్తుత ఫారమ్‌ను అధిగమించి మళ్లీ బలంగా తిరిగి వస్తాడని జట్టు యాజమాన్యం, అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. టీ20 ప్రపంచకప్‌లో ఇంకా మ్యాచ్‌లు మిగిలి ఉండటం అతనికి తిరిగి ఫారమ్ అందుకునే అవకాశంగా మారనుంది.

## అఫ్గానిస్తాన్ ఘన విజయం..





**ఢిల్లీ** టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా ఢిల్లీలోని అరుణ్ జైట్లీ మైదానంలో జరిగిన మ్యాచ్‌లో అఫ్గానిస్తాన్ జట్టు యూఏఈపై ఐదు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. 161 పరుగుల లక్ష్యాన్ని అఫ్గాన్ జట్టు 19.2 ఓవర్లలోనే ఛేదించి ఈ టోర్నీలో తొలి విజయాన్ని నమోదు చేసింది. ఈ గెలుపుతో తదుపరి దశ ఆశలను సజీవంగా ఉంచుకుంది.ముందుగా బ్యాటింగ్ చేసిన యూఏఈ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లు కోల్పోయి 160 పరుగులు చేసింది. సోహైబ్ ఖాన్ అర్ధశతకంతో జట్టును నిలబెట్టగా, అలీషాన్ షరాఫు కీలక పరుగులు చేశాడు. అఫ్గానిస్తాన్ బౌలర్లలో అజ్మతుల్లా ఒమర్జాయ్ నాలుగు వికెట్లు తీసి యూఏఈ పరుగుల వేగాన్ని తగ్గించాడు. ముజీబుర్ రెహమాన్ రెండు వికెట్లు, రషీద్ ఖాన్ ఒక వికెట్ సాధించారు.161 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన అఫ్గానిస్తాన్ జట్టుకు ఇబ్రహీం జర్దాన్ అర్ధశతకంతో బలమైన ఆరంభం ఇచ్చాడు. చివర్లో అజ్మాతుల్లా రెహమాన్ వేగంగా పరుగులు చేసి జట్టును విజయానికి చేర్చాడు. రసూలీ కూడా ఉపయోగకరమైన ఇన్నింగ్స్ ఆడాడు. యూఏఈ బౌలర్లలో జునైద్, అర్ఫాన్ చెరో రెండు వికెట్లు తీసుకోగా, జవాదుల్లా ఒక వికెట్ సాధించాడు.బ్యాట్‌తో కీలక ఇన్నింగ్స్ ఆడటంతో పాటు బంతితో నాలుగు వికెట్లు తీసుకున్న అజ్మాతుల్లా రెహమాన్‌కు మ్యాచ్‌లో ఉత్తమ ఆటగాడు పురస్కారం లభించింది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com